


# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:37 హైదరాబాద్, ఆదివారం, 20 జూలై 2025 పేజీలు: 12 వెల: 1.00






## కులగణన డేటా మాత్రమే కాదు.. తెలంగాణ హెల్త్ చెకప్!

12లో



## మాల్దీవుల పర్యటనకు ప్రధాని మోదీ!

12లో



## నకిలీ కాల్ సెంటర్ ముఠా గుట్టురట్టు.. 9 మంది అరెస్టు

12లో

## లాల్‌దర్వాజ సింహవాహినీ అమ్మవారి బోనాలకు సర్వం సిద్ధం

హైదరాబాద్:117 ఏళ్ల చరిత్ర కలిగిన లాల్‌దర్వాజ సింహవాహినీ అమ్మవారి బోనాల సమర్పణకు సర్వం సిద్ధమైంది. ఆ తల్లికి బోనం సమర్పిస్తే తమను కంటికి రెప్పలా కాపాడుతుందని భక్తులు విశ్వసిస్తారు.



## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

12లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌దే విజయం: మహేశ్‌కుమార్ గౌడ్



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బనకచర్ల విషయంలో హరీశ్‌రావు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షల మేరకే తెలంగాణలో పాలన జరుగుతోందని వివరించారు.

అంతకుముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీగౌడ్, సంజయ్‌గౌడ్ పార్టీలో చేరారు. వారికి మహేశ్‌కుమార్ గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు.



## కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో 2026లో ఉత్పత్తి ప్రారంభం: రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

హనుమకొండ: కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు.అనంతరం అశ్వినీ వైష్ణవ్ మీడియాతో మాట్లాడారు. కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని.. పనులు వేగంగా సాగుతున్నాయని అన్నారు. 2026లో కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందన్నారు. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయన్నారు. భవిష్యత్తులో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

12లో



## కడుపులో కత్తులు పెట్టుకుని రాజకీయం చేయడం చేతకాదు

12లో


### పార్లమెంటులో అమీతుమీ..

## ఇండియా కూటమి వర్చువల్ మీట్

న్యూఢిల్లీ: పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో అధికార పక్షంతో అమీతుమీకి ఇండియా కూటమి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా సమావేశాల్లో చర్చించాల్సిన కీలక అంశాలు, అను-సరించాల్సిన వ్యూహంపై విపక్ష ఇండియా కూటమి నేతలు శనివారం వర్చువల్ సమావేశం నిర్వహించారు. 24 పార్టీలకు చెందిన నేతలు హాజరయినట్టు కాంగ్రెస్ నేత, రాజ్యసభ ఎంపీ జైరామ్ రమేష్ తెలిపారు.

చాలా వారాల తర్వాత ఇండియా కూటమి నేతల సమన్వయ సమావేశం జరగడం విశేషం.


కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చీఫ్ సోనియాగాంధీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, సీపీఐ (ఎంఎల్) ప్రధాన కార్యదర్శి దీపంకర్ భట్టాచార్య తదితరులు ఈ వర్చువల్ మీట్‌లో పాల్గొన్నారు. బీహార్‌లో ఎన్నికల కమిషనర్ ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టడం, ఇటీవల పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ వంటి అంశాలు సమావేశం ఎజెండాలో కీలకంగా ఉన్నాయి.




భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు తాను మధ్యవర్తిత్వం చేశానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించుకోవడం, తన నివాసంలో కాలిన నోట్ల కట్టలు కనిపించడంతో వివాదంలో చిక్కుకున్న జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుండటంపై వీటిపై ఉభయసభల్లో అనుసరించాల్సిన వైఖరిని సమావేశంలో చర్చించినట్టు తెలుస్తోంది.

## డీకే కాన్వాయ్‌కు ప్రమాదం.. ఐదుగురికి గాయాలు

మాండ్య: కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ శనివారంనాడు తృటిలో ప్రమాదం తప్పించుకున్నారు. మాండ్యా జిల్లాలో ఆయన కాన్వాయ్‌లోని ఒక వాహనం బోల్తాపడటంతో డ్రైవర్‌తో సహా ఐదుగురు ఎస్కార్ట్ సిబ్బంది గాయపడ్డారు.శీరంగపట్న ప్రాంతంలోని ఎక్స్‌ప్రెస్‌వేపై గౌడహళ్లి సమీపంలో ఈ ప్రమాదం చోటుచే సుకుంది. ఎస్కార్ట్ వాహనం డివైడర్‌ను ఢీకొట్టి తల్లకిందు లైంది. క్షతగా త్రులను మైసూరులోని ఆసుపత్రికి తరలించారు. వారికి తగిన వైద్య చికిత్స అందేలా చూడాలని అధికారులను డీకే శివకుమార్ ఆదేశించారు. ఎస్పీ మల్లి కార్జున్ బలదండి స్వయంగా ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రుల పరిస్థితిని తెలుసు కున్నారు.కాగా, కాన్వాయ్ ప్రమాదం అనంతరం డీకే శివకుమార్ తిరిగి బెంగళూరుకు చేరుకున్నారు. ఆయన వెనుకనున్న కారు అదుపు తప్పి డివైడర్‌ను తాకడంతో బోల్తాపడిందని ప్రాథమిక సమాచారం.



## కొత్త సీజేగా ప్రమాణ స్వీకారం..

%తెలంగాణ హైకోర్టు నూతన సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో ఆయన చేత గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. గతంలో ఆయన త్రిపుర హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు.

హైదరాబాద్:: తెలంగాణ హైకోర్టు నూతన సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో ఆయన చేత గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ) ప్రమాణం చేయించారు. గతంలో ఆయన త్రిపుర హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ) హాజరయ్యారు. నూతన సీజేగా ప్రమాణం చేసిన ఏకే సింగ్ కు అభినందనలు తెలియజేశారు. కాగా ఇటీవల దేశంలో ఐదుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులను బదిలీ చేస్తూ, ఐదు హైకోర్టులకు కొత్త సీజేలను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణతో పాటు త్రిపుర, మద్రాస్, రాజస్థాన్ హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులు బదిలీ అవ్వగా..

12లో

# ఆఫీస్ లో రొమాన్స్ కల్చర్

ప్రేమ ఎప్పుడు, ఎక్కడ మొదలవుతుందో ఎవరు చెప్పలేరు కరెక్టే. కానీ పెళ్లి తర్వాత కూడా ప్రేమలు పుడుతున్నాయంటూ రీసెంట్ స్టడీ తెలిపింది. అదీ కూడా ఎక్కడో కాదు.. ఆఫీస్?లే అడ్డాగా మారుతున్నాయంటూ షాకింగ్ విషయాలు వెల్లడించింది.ప్రస్తుతం మార్కెట్?లో రొమాంటిక్? రిలేషన్?షిప్స్ అందుబాటులో ఉంటున్నాయి. మార్కెట్?లో ఉన్నాయంటే ఇవేమి కొనుక్కునేవి కాదు. కానీ మార్కెట్?లో దొరికే వస్తువుల్లా మారిపోయాయి రిలేషన్?షిప్స్. ముఖ్యంగా జెన్? జి కిడ్స్ ఈ రిలేషన్? షిప్స్? ట్రెండ్స్?ని బాగా ఫాలో అవుతున్నారు. ప్రతి వ్యక్తితోనూ వారికున్న రిలేషన్?కి విచిత్రమైన పేర్లు పెట్టేసి ట్రెండ్ చేస్తున్నారు. తాజాగా జరిగిన సర్వే ప్రకారం.. ఆఫీసులో పనితో పాటు.. ఉద్యోగులు ప్రేమలో కూడా పడుతున్నారని.. దానికి కూడా కొన్ని కారణాలు ఉన్నాయని తెలిపింది. ఇంతకీ ఆ సర్వే ఏంటి? దానిలోని షాకింగ్ విషయాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. రిలేషన్? షిప్స్? అనేవి రోజు రోజుకి కొత్త రంగు పులుముకుంటున్నాయి. ఈ రంగుల ప్రపంచం కోసం స్కూల్, కాలేజీ రోజులకే వెళ్లక్కర్లేదు. ఆఫీసులకు కూడా వెళ్లొచ్చు. ఇది మేము చెప్పేది కాదు.. ఈ అంశంపై నిర్వహించిన అనేక పరిశోధనలు చెప్తున్నాయి. పెళ్లికానీ వారితో పాటు.. వివాహితులు కూడా ఆఫీసుల్లోని తమ సహోద్యోగులతో ప్రేమ వ్యవహారాలు నడిపిస్తున్నారని తేలింది. ఇక్కడ గుర్తించాల్సిన మరో విషయం ఏమిటంటే.. గతంలో ఇతర దేశాల్లో ఈ కల్చర్ ఉండేదని.. ఇప్పుడు ఇండియాలో కూడా ఇది సాధారణంగా మారిపోయిందని తేల్చింది. ఈ సెన్సిటివ్ అంశంపై ఫోర్బ్స్ అడ్వైజర్ 2023-24కు గానూ ఓ సర్వే నిర్వహించింది. దీనిలో భాగంగా వారు 100 మంది ఉద్యోగులలో 60 మంది ఉద్యోగులు ఆఫీసు ప్రేమలో భాగమవుతున్నారంటూ షాకింగ్ విషయాలు తెలిపింది. హైలెట్ ఏంటి అంటే వీరిలో 40 శాతం మంది తమ పార్టనర్?తో కలిసి జీవించలేకపోతున్నామనే రీజన్ చూపించి.. ఆఫీస్ రిలేషన్?లోకి వెళ్తున్నారట. అటు తమ పార్టనర్?తో పాటు.. ఇటు లవ్?లో ఉన్నవారిని మోసం చేస్తూ ప్రేమ బంధాన్ని కొనసాగిస్తున్నట్లు తేలింది. ఫోర్బ్స్ అడ్వైజర్స్ చేసిన ఈ సర్వేలో 2000 మంది ఉద్యోగులు పాల్గొనగా.. వారిలో 61 శాతం మంది ఈ తరహా రిలేషన్?లోకి వెళ్లినట్లు తెలిపారు. 50 శాతం మంది ఉద్యోగులు తమ సహోద్యోగులను ఫ్లర్ట్ చేస్తున్నట్లు తెలిపారు. ఇండియాలోని పలు నగరాల్లో ఈ ఆఫీస్ ప్రేమలు పెరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇండియాలో, ప్రపంచవ్యాప్తంగా పెద్ద నగరాల్లో పని చేసే ఉద్యోగుల్లో 20 నుంచి 25 శాతం మంది తమ సహోద్యోగితో రిలేషన్ పెంచుకున్నట్లు తెలిపారు. ఆఫీస్?లో ఈ తరహా రిలేషన్స్ పెరగడానికి కొన్ని కారణాలు ఉన్నాయట. దానిలో మొదటిది ఏంటి అంటే.. ఆఫీస్ తర్వాత బయటకు వెళ్లి లవ్? లైఫ్?ని వెతుక్కోవడం కష్టమవుతుందట. అంత సమయం ఉండట్లేదు కాబట్టి.. పైగా ఆఫీస్?లోనే ఎక్కువ సమయం ఉంటారు కాబట్టి.. బయటకు వెళ్లే అవసరం లేకుండా అదే ప్రదేశంలో లవ్ లైఫ్?ని ఎంచుకుంటున్నారట. ఈ తరహా ప్రేమను కొనసాగించడం చాలా ఈజీ అని 65 శాతంమంది ఒప్పుకున్నారు.సమస్యలను ఒకరికొకరు పంచుకోవడం ప్రారంభించినప్పుడు ఈ స్నేహం మొదలవుతుందన్నారు. ఈ తరహా రిలేషన్ కొనసాగించేవారు వర్క్?ని పక్కన పెడుతున్నారా అంటే లేదట. ఇంకా త్వరగా తమ టార్గెట్స్?ని కంప్లీట్ చేస్తున్నారట. అప్పుడు తాము ప్రేమించిన వారితో ఎక్కువ సమయం గడపవచ్చని భావిస్తున్నారట. ఈ ఆఫీస్ రిలేషన్ వల్ల కుటుంబంపై కచ్చితంగా ప్రభావం ఉంటుందట. ఎందుకంటే బయట కావాల్సిన రిలీఫ్ దొరికేస్తుంటే ఇంక ఇంట్లో దాని గురించి ఆలోచించట్లేదట. పైగా ఇంటికెళ్తే ఖర్చులు, బాధలు, వంటివే ఎక్కువగా కనిపిస్తాయట. కేవలం తిని, పడుకోవడానికి ఇంటికి వెళ్లేవారు కూడా ఉన్నారు. మరి ఫ్యామిలీతో టైమ్ స్పెండ్ చేసే వీలు ఎక్కడ ఉంటుంది. ఈ ఆఫీస్ రిలేషన్స్ వల్ల సొంత ఫ్యామిలీకి దూరమవుతున్నారని గుర్తిస్తే ఈ ట్రెండ్ కాస్త కనుమరుగయ్యే అవకాశముంది. ఇది క్లాసిక్ రిలేషన్?గా చెప్పొచ్చు. ఇద్దరు వ్యక్తులు జీవితాంతం కలిసి ఉండాలని కోరుకుంటూ లేదా డేటింగ్ చేస్తూ పెళ్లి చేసుకోవాలనుకుంటే దానిని రిలేషన్?షిప్ అంటారు. దీనిలో కమిట్?మెంట్ మేజర్ రోల్ ప్లే చేస్తుంది. అలాగే ఒకరికొకరు ఇచ్చుకున్న ప్రామిస్?లను వర్క్? అవుట్ చేసేందుకు ఇద్దరు ప్రయత్నిస్తూ ఉంటారుఈ రిలేషన్?లో ఇద్దరూ ఒకరినొకరు ఇష్టపడతారు. కానీ దానికంటూ ఏమి పేరు పెట్టరు. వీరు డేట్స్?కి వెళ్తారు. రోజంతా చాటింగ్ చేసుకుంటారు. కొన్ని సందర్భాల్లో రొమాన్స్ కూడా చేసుకుంటారు. కానీ ఈ రిలేషన్?ని సీరియస్?గా తీసుకెళ్లరు. పరిస్థితులకు అనుగుణంగా తమ రిలేషన్ కొనసాగిస్తారు. ఈ రిలేషన్?లో ఇద్దరూ ప్రేమించుకుంటారు. అలాగే వీరిద్దరూ వేరే వాళ్లతో రిలేషన్?ని పెట్టుకున్నా ఎలాంటి గొడవలు లేకుండా యాక్సెప్ట్ చేస్తారు. ఈ రిలేషన్?షిప్?ని కమ్యూనికేషన్?తో, నమ్మకంతో ముందుకు తీసుకెళ్తారు. ఎలాంటి జెలసీ ఉండదు. ప్రేమించుకున్న ఇద్దరు వ్యక్తులు సిటీకి దూరంగా, విదేశాల్లో ఉంటూ తమ ప్రేమను కొనసాగిస్తే దానిని లాంగ్ డిస్టెన్స్ రిలేషన్?షిప్ అంటారు. తమ శారీరక, మానసిక రిలేషన్?ని కాల్స్, మెసేజ్?లు, వీడియో చాట్స్?తో రిప్లేస్ చేస్తారు. వాళ్లు కలిసినప్పుడు ఆ మూమెంట్?ని సెలబ్రేట్? చేసుకుంటారు. ఇద్దరు ప్రేమించుకున్న వ్యక్తులు విడిపోయేంత గొడవపడిన మళ్లీ కలిసి ఉండడాన్ని లవ్ హేట్ రిలేషన్?షిప్ అంటున్నారు. వారిపై ప్రేమను, కోపాన్ని, ఫ్రస్టరేషన్?ని కూడా ఒకేలా ఎదుటి వ్యక్తికి చూపిస్తారు. క్రిస్పీగా చెప్పాలంటే వారు ఒకరికొకరు అర్థంకారు. కానీ కలిసే ఉంటారు. విడిపోయి ఉండలేరు. ఆఫీస్ కోసం తర్వగా ఇంటి నుంచి బయల్దేరడం, ఆఫీస్? నుంచి లేట్?గా రావడం వల్ల వారికి ఆఫీస్? అన్ని రకాలుగా సేఫ్ అనిపిస్తుందని తెలిపారు. ఎ

# యాక్టింగ్ సీఎం... అసలు ఎప్పుడు 01 ట్రెండింగ్ లో పవన్

విజయవాడ, జూలై 19, (న

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి త్వరలో తన క్యాబినేట్ సహచరులతో కలిసి సింగపూర్ పర్యటనకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పాలన పగ్గాలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అప్పగించబోతున్నట్టు వార్తలు వచ్చాయి. సోషల్ మీడియాలో ఓ వర్గం వాళ్లు దీన్ని తెగ ప్రచారం నిర్వహించారు.



దీనిపై కూటమి ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఏపీలో పొత్తులో ఉన్న తెలుగు దేశం, జనసేన మధ్య చీలిక తీసుకురావడానికి వైసీసీకి చెందిన కొంత మంది నేతలు వీటిని వ్యూహాత్మకంగా ప్రచారం చేసారని చెబుతున్నారు. ఇద్దరి మధ్య చిచ్చు రాజేసి అందులో చలిమంటలు కాచుకునే వ్యూహంతోనే ఈ ప్రచారానికి వైసీపీ తెర లేపిందని చెబుతున్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పలు దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంగా వివిధ దేశాల్లో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఎపుడు తన బాధ్యతలను వేరే వాళ్లకు అప్పగించిన దాఖలాలు లేవు. ఇలా వేరే వాళ్లు ఇంఛార్జ్ ప్రైమ్ మినిష్టర్, ఇంఛార్జ్ ముఖ్యమంత్రులనేవి రాజ్యాంగంలో లేవు.ఒకవేళ ప్రధాని గానీ, ముఖ్యమంత్రి కానీ.. తమకు వీలు లేనపుడు తమకు సంబంధించిన ఫైల్స్ క్లియర్ చేయమని తమ క్యాబినేట్ సహచరుల్లో ఎవరికైనా ఒకరికి బాధ్యతలు అప్పగించవచ్చు. కేవలం గవర్నర్ ను తెలిగిస్తే.. మాత్రమే వేరే వాళ్లకు ఇంఛార్జ్ గవర్నర్ పదవులను అప్పగించడం అనేది రాజ్యాంగంలో ఉంది. ఇక చంద్రబాబు నాయుడు, వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి గానీ.. మాజీ సీఎం కేసీఆర్ కానీ విదేశీ పర్యటనలకు వెళ్లినపుడు ఎక్కడా ఇంచార్జ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు అప్పగించిన దాఖలాలు లేవు. అక్కడి నుంచే ఆన్ లైన్ లోనే సమీక్షలు నిర్వహించేవారని గుర్తు చేస్తున్నారు. అయితే ఉప ముఖ్యమంత్రులను గౌరవించడంలో చంద్రబాబే తర్వాతే ఎవరైనా అని టీడీపీ, జనసేన శ్రేణులు చెబుతున్నాయి. గతంలో కాంగ్రెస్, వైసీపీ ప్రభుత్వాల్లో చాలా మంత్రి డిప్యూటీ సీఎంలుగా పనిచేసినా.. వారి ఫోటోలను ఎక్కడా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించని దాఖలాలు లేవు. కానీ చంద్రబాబు నాయుడు మాత్రం తన ఫోటోతో పాటు డిప్యూటీ సీఎం ఫోటోలను ఉంచారనే విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అయితే వైసీపీ నేతల మాత్రం చంద్రబాబు నాయుడు ఏ దిక్కు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పవన్ ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో ఉంచుతున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు. అయితే రాజ్యాంగం ప్రకారం సీఎం అందుబాటులో లేనపుడు తన క్యాబినేట్ లో ఓ మంత్రికి ఇంఛార్జ్ బాధ్యతలు అప్పగించవచ్చు. ఇది పూర్తిగా సీఎం విచక్షణ అధికారంపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ పవన్ కళ్యాణ్ కు బాధ్యతలు అప్పగించాలనుకుంటే చంద్రబాబు ఇంఛార్జ్ సీఎంగా ఆయన్ని నియమించవచ్చు. రాజ్యాంగంలో ఉప ముఖ్యమంత్రి పదవి లేదు. క్యాబినేట్ పదవిలో భాగంగా ఏర్పడిన పదవి మాత్రమే. అయితే ముఖ్యమంత్రి ఇతర దేశాలకు వెళ్లినపుడు కానీ.. ఆయన ఆరోగ్యం బాగాలేపుడు తన క్యాబినేట్ సహచరులుకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయి.

మరెప్పుడు

పవన్ ఏపీ సీఎం' ఇప్పుడిదే ట్రెండింగ్.. ఏ వెబ్ సైట్ చూసినా.. ఏ సోషల్ మీడియా ఓపెన్ చేసినా పవన్ సీఎం అంటూ హోరెత్తిస్తున్నారు. సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్‌లు, కొన్ని మీడియా వెబ్‌సైట్లు "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తాత్కాలికంగా ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరిస్తున్నారు" అనే ప్రచారాన్ని చేస్తున్నాయి. జనసేన అభిమానులు ఈ వార్తను ఆనందంగా పంచుకుంటూ, "మన కలలు నెరవేరాయి" అంటూ పోస్టులు చేస్తున్నారు. అయితే, ఈ వార్తకు ఉన్న ఆధారాలు ఏమిటి? వాస్తవం ఏమిటి? అసలు ఇది సాధ్యమేనా? అన్నది ప్రశ్న.డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న పవన్ కల్యాణ్ తాత్కాలికంగా సీఎంగా బాధ్యతలు తీసుకోనున్నారంటూ పలు సోషల్ మీడియా ఖాతాలు ప్రచారం ప్రారంభించాయి. కొన్ని యూట్యూబ్ ఛానెల్‌లు దీనిని "బ్రేకింగ్ న్యూస్"గా ప్రసారం చేశాయి. దీని మీదే ఆధారపడి జనసేన అభిమానులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.ఇది చంద్రబాబు వ్యూహమేనా? లేక ఎవరో మంట పెట్టే ప్రయత్నమా? అన్నది అందరికీ డౌట్ కొడుతోంది. ఈ ప్రచారం గమనిస్తే, ఇది ఒక రాజకీయ మాయాజాలంగా కనిపిస్తోంది. చంద్రబాబు విదేశీ పర్యటనకు వెళు న్న నేపథ్యంలో ఆ సమయంలో పవన్‌ను తాత్కాలికంగా సీఎం చేస్తారన్న ఊహాగానాలు వ్యాప్తి చెందడం, టీడీపీ-జనసేన మధ్య అపోహలు కలిగించాలన్న కుట్రగా అనిపిస్తోంది. చంద్రబాబు రాజకీయంగా ఎంత అప్రమత్తుడో అందరికీ తెలిసిందే. గతంలో ఎన్టీఆర్ విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడు నాదెండ్ల భాస్కర్ రావు ఏకంగా సీఎం అయ్యి ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచాడు. దానికి చంద్రబాబే నాడు ప్రధాన సాక్షి కావడంతో బాబు ఇలాంటి ప్రయోగాలు అస్సలు చేయడు. చేయలేదు. నాలుగు రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం బాధ్యతలు ఎవరికీ అప్పగించరు. మరీ ముఖ్యంగా డిప్యూటీ సీఎం అయిన పవన్ కల్యాణ్‌కు అప్పగించడం అసంభవం అనే చెప్పాలి.రాజ్యాంగం ప్రకారం "డిప్యూటీ సీఎం" అనే పదవి కేవలం లాంఛనప్రాయమైనది. దీనికి ప్రత్యేక అధికారాలు ఉండవు. అది ఒక గౌరవ హోదా మాత్రమే. పాలనా వ్యవహారాల్లో డిప్యూటీ సీఎంకు ఏ ప్రత్యేక అధికారం ఉండదు. మంత్రివర్గంలోని ఒక సాధారణ సభ్యుడిగానే ఆయన్ను పరిగణిస్తారు. ఒక సీఎం విదేశీ పర్యటనలలో ఉన్నప్పుడు సాధారణంగా ఏ బాధ్యతను కూడా తాత్కాలికంగా ఇతరులకు అప్పగించరు. ఎందుకంటే బాబు ఎవరినీ నమ్మడు.. అత్యవసర ఫైళ్లను, ముఖ్య నిర్ణయాలను విదేశాల నుంచే పరిశీలించగల సామర్థ్యం చంద్రబాబుకు ఉంది. అంతేకాదు, గతంలో ఎన్నిసార్లు విదేశీ పర్యటనలలో పాల్గొన్నా ఎప్పుడూ ఇన్‌చార్జి సీఎంగా ఎవరినీ నియమించలేదు.ప్రస్తుతం మంత్రివర్గంలో టీడీపీ తరఫున కీలకమైన బాధ్యతలు నారా లోకేష్ చూసుకుంటున్నారు. అయితే ఆయనకు కూడా ఇన్‌చార్జ్ సీఎంగా అవకాశం ఇవ్వలేదు. అలాంటప్పుడు పవన్ కల్యాణ్‌కు ఇస్తారా? అదీ ప్రత్యేక ప్రయోజనం లేకుండా? దీన్ని బట్టి బాబు నమ్మడు.. పవన్ సీఎం కాలేడు అన్నది నిజం..ఈ ప్రచారం వెనుక అసలైన ఉద్దేశ్యం, టీడీపీ-జనసేన మధ్య సున్నిత బంధాన్ని బలహీనపర్చడమే అనిపిస్తుంది. పవన్ కల్యాణ్ అభిమానుల్లో "ఇదిగో మేము కోరుకున్నది నెరవేరింది" అనే భావన కలిగించి, తర్వాత అది నిరాశకు దారితీసేలా, తద్వారా అసహనం పెంచే ప్రయత్నం అయి ఉండవచ్చు.సమాజంలో మారుతున్న ప్రచార పద్ధతుల వలన ఎంతటి అవాస్తవమైన వార్తలైనా హోరెత్తేలా మారాయి. కానీ ప్రజలు, ముఖ్యంగా రాజకీయ విషయాల్లో ఆసక్తి కలిగిన వారు, సంక్షిప్తంగా కాకుండా విశ్లేషణాత్మకంగా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ వార్తపై ఉద్వేగం కన్నా సూక్ష్మ పరిశీలన అవసరం. "వాట్సాప్ విశ్వాసం" కంటే "వాస్తవ విజ్ఞానం" మిన్న.

# బోనాలెత్తిన పాఠశాల ఉపాధ్యాయురాళ్లు -కాకతీయ పాఠశాలలో బోనాల సంబరాలు

మంథని తెలంగాణ బోనాల పండుగ సందర్భంగా ముందస్తుగా శనివారం మంథని కాకతీయ పాఠశాలలో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరము ఆషాడ మాసంలో నిర్వహించే బోనాల సందర్భంగా కాకతీయ పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయురాళ్లు బోనమెత్తారు. ఈ సందర్భంగా కాకతీయ పాఠశాల ప్రాంగణం నుండి బోనమెత్తి ఊరేగింపుగా రేణుక ఎల్లమ్మ గుడి వరకు ఊరేగింపుగా వెళ్లారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో రేణుక ఎల్లమ్మ గుడి వరకు బోనాలతో అంగరంగ వైభవంగా ఆటపాటలతో ఈ శోభయాత్ర సాగింది. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచారకులు రాష్ట్ర కార్యదర్శి రాజమౌళి గౌడ్ మాట్లాడుతూ మన యొక్క తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను అందరికీ తెలియజెప్పడం మన బాధ్యత అని ఇలాంటి కార్యక్రమము మంథని పట్టణంలో నిర్వహించడం మొట్టమొదటిసారి అని ప్రశంసిస్తూ పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డికి భగవద్గీతను అందజేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ వానలు బాగా కురవాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పంటలు బాగా పండాలని కోరుకుంటూ అమ్మవారి దీవెనలు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. మంథని డివిజన్ లోనే ఇలాంటి కార్యక్రమము నిర్వహించడం మొట్టమొదటిసారి అని అన్నారు. అనంతరము రేణుక ఎల్లమ్మ గుడిలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కాకతీయ పాఠశాల డైరెక్టర్లు కిరణ్ రెడ్డి, రవి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అభ్యాస కళాశాలలో బోనాలు

అల్వాల్ అల్వాల్లో బోనాల పండుగ సందర్భంగా అభ్యాస జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో బోనాలతో కళాశాల నుండి మున్సిపల్ ఆఫీసు ఎదురుగా ఉన్నటువంటి ఉప్పలమ్మ దేవాలయం కు వచ్చి బోనం నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పోతురాజుల నృత్యాలు ,విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు కాలేజీ యాజమాన్యం పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

సంగారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట మండల శివారులోని మూలమలుపు వద్ద ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. బైక్, టాటా ఏస్ వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఘటనలో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలుఅయ్యాయి. క్షతగాత్రులు కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు.గాయపడిన వారిని 108 ద్వారా నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలి

బ్రహ్మం గారి మఠం

తెలుగుదేశం పార్టీ ఏడాది పాలన వైఫల్యాలతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎగ్గొట్టిన వైనం వైఎస్ఆర్సిపి నేతలు నాయకులు కార్యకర్తలు లక్ష్యంగా సాగుతున్న కుట్రలు దాడులపై సమావేశంలో చర్చించారు శుక్రవారం పోరుమామిళ్ల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు

# అచ్చెన్నకు వరుస కష్టాలు

శ్రీకాకుళం, జూలై 19,

కింజారపు కుటుంబం అంటే సిక్కోలు జిల్లాలో తిరుగులేదు. ఇప్పుడు ఆ కుటుంబం నుంచి ఒకరు రాష్ట్రమంత్రిగా, మరొకరు



కేంద్ర మంత్రిగా ఉన్నారు. కేంద్ర మంత్రిగా కింజారపు రామ్మోహన్ నాయుడు పౌరవిమానయాన శాఖను చేపట్టారు. యువకుడు కావడంతో ఆయనకు ఢిల్లీలో చంద్రబాబు కీలక బాధ్యతలను అప్పగించారు. అతి చిన్న వయసులో కేంద్ర మంత్రి అయిన రామ్మోహన్ నాయుడు మంచి పేరు సంపాదించుకున్నాడు. అయితే ఇటీవల అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదం ఘటనతో కొంత ఇబ్బంది పడినా ఆయన పనితీరు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు లేవు. రామ్మోహన్ నాయుడుకు తెలుగుదేశం పార్టీలోనూ మంచి ప్రయారిటీ లభిస్తుంది... సైకిల్ తో సమానంగా వ్యవసాయ శాఖ కావడంతో... అయితే ఇదే సమయంలో రామ్మోహన్ నాయుడు బాబాయి అచ్చెన్నాయుడు మాత్రం మంత్రిపదవిలో ఉన్నా ఆనందం మాత్రం లేదు. అచ్చెన్నాయుడు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉండటమే ఇందుకు కారణం. అందరు మంత్రులదీ ఒక ఎత్తు. అచ్చెన్నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యవసాయ శాఖ మరొక ఎత్తు. నిరంతరం ఏదో ఒక సమస్య అచ్చెన్నాయుడును శాఖాపరంగా వెంటాడుతూనే ఉంది. ఇబ్బందులు పెడుతూనే ఉన్నాయి. క్షణం తీరిక లేకపోయినా ఏదో ఒక సమస్య మెడకు వచ్చి చుట్టుకుంటుంది. ఒక సమస్య నుంచి బయటపడ్డామని భావించే లోపు మరొక సమస్య వచ్చి పడుతుండటంతో అచ్చెన్నాయుడుకు ఊపిరిసలపకుండా చేస్తున్నాయనే చెప్పాలి. సహజంగా హోం మంత్రికి కొన్ని ఇబ్బందులుంటాయి. కానీ అదేమి విచిత్రమో కానీ ఈ ఏడాదికాలంలోనే వ్యవసాయ శాఖ మంత్రికి వచ్చినన్ని కష్టాలు ఏ శాఖకు రాలేదంటే అది అచ్చెన్న దురదృష్టమేనని సొంత పార్టీ నేతలే అంటున్నారు. వ్యవసాయ శాఖలో మంత్రిగా ఉన్న అచ్చెన్నాయుడు పనితీరుపైన కూడా ఇవి ప్రభావం చూపే అవకాశముందంటున్నారు. పొగాకు, మిర్చి, మామిడి పంటలకు సరైన గిట్టుబాటు రాకపోవడంతో రైతులు రోడ్డెక్కారు. దీంతో విపక్షనేత వైఎస్ జగన్ మూడు చోట్లకు మిర్చి రైతులను గుంటూరులోనూ, పొగాకు రైతులను పొదిలిలోనూ, మామిడి రైతులను చిత్తూరులోనూ పరామర్శించారు. దిగుబడి ఈ ఏడాది ఎక్కువ కావడంతో గిట్టుబాటు ధరలు లభించడం లేదని ప్రభుత్వం చెబుతోంది.ఢిల్లీ చేరుకున్న సిట్ టీం ఖరీఫ్ ప్రారంభం కావడంతో... ఖరీఫ్ సాగు ప్రారంభమయిన నేపథ్యంలో రైతులు అన్ని పంటలను వేశారు. దీనికి తోడు నైరుతి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించినా వానలు కూడా పడకపోవడంతో సాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. వేసిన పంటలు కూడా నీరు అందక ఎండిపోయే పరిస్థితికి వచ్చింది.దీంతో పాటు యూరియా దొరక్క రైతులు రోడ్డెక్కుతున్నారు. యూరియా కొరత కారణంగా రైతులు రైతుసేవా కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మరొకవైపు అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా జమ కాకపోవడంతో మొత్తం మీద అచ్చెన్న శాఖ అస్తవ్యస్థంగా మారిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

======================

## భార్యను చంపిన భర్త సూసైడ్

తిరుపతి

చంద్రగిరి నియోజకవర్గం మంగళం సమీపంలో శనివారం తెల్లవారుజామున ఉష తన భర్త లోకేశ్వర్ చేతిలో దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. అయితే హత్య అనంతరం లోకేశ్వర్ సైతం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తిరుమల నగర్ లోని ఆయన ఇంటిలో ఉరి వేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, సీఐ సునీల్ కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

## 30 రూపాయలకే చీర ఆఫర్ తన్నుకున్న మహిళలు

అనంతపురం:

తాడిపత్రి లో కాసం ఫ్యాషన్స్ లో మహిళలు పరస్పరం జుట్టు పట్టుకుని కొట్టుకున్నారు. ఆషాడం సందర్బంగా బంపర్ ఆఫర్ సేల్స్ అంటూ కాసం యాజమాన్యం ప్రచారం చేసింది. 30 రూపాయలకే చీర అనడంతో మహిళలు తండోపతండాలుగా వచ్చారు. భారీగా మహిళలు రావడం తో యాజమన్యం ఏర్పాట్లు చేయలేక చేతులెత్తేసింది. కవరేజ్ కు వెళ్లిన జర్నలిస్టుల ను లోపలికి అనుమతించలేదు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల

శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన మంత్రి పొంగూరు నారాయణ, సంగీత దర్శకుడు మణి శర్మ, మహారాష్ట్ర ఎంపీ శ్రీకాంత్ షిండే స్వామివారిని విడివిడిగా వీఐపీ ప్రారంభ సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వీరికి అధికారులు ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద ఆశీర్వచనం అందించగా, అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## రేణిగుంటకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

తిరుపతి

జిల్లా పర్యటన నిమిత్తం విజయవాడ నుండి ప్రత్యేక విమానంలో రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. విమానాశ్రయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం రోడ్డు మార్గాన రేణిగుంట మండలం తూకివాకంలో తిరుపతి కార్పొరేషన్ కు చెందిన ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను సందర్శించడానికి బయలుదేరి వెళ్లారు.

## రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు ఎంపి మిథున్ రెడ్డి

విజయవాడ

సిట్ విచారణకు హాజరు కాకమయుందు ఎంపీ మిథున్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. సిట్ చీఫ్ రాజశేఖర్ బాబుతో ఫోన్లో మాట్లాడాను. విచారణకు వస్తున్నట్లు సమాచారం ఇచ్చనని అన్నారు. ఏపీలో కక్షపూరిత రాజకీయాలు జరుగుతున్నాయి.. మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు. కేసులకు భయపడే ప్రసక్తే లేదు.. భయపడే వ్యక్తిని అయితే రాజకీయాల్లోనే ఉండనని అన్నారు. తప్పుడు కేసులను ధైర్యంగా ఎదుర్కొంటా.. 2014-19లోనూ నాపై తప్పుడు కేసులు పెట్టారు. నా ఫోన్ లు మీకు ఇస్తా.. విచారణకు సహకరిస్తా.. ఏదో రకంగా బురదజల్లాలని చూస్తున్నారని అన్నారు.

## అర్చకుల సమస్యలను ముఖ్యమంత్రికి వివరించిన డా చైర్మన్

తిరుపతితిరుపతి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి తిరుపతి విమానాశ్రయంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం టిటిడిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అర్చకుల సమస్యలను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి వివరించారు. ముఖ్యమంత్రి కి అర్చకులు చేత వినతి పత్రం అందజేయించారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ అర్చకుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి అర్చకులు కృతజ్ఞతలు తెలియజేశారు

## ప్రజా సమస్యలను లేవనెత్తే నాయకులపై కేసులు సరికాదు

హైదరాబాద్రాజ్యాంగబద్ధంగా ప్రజా సమస్యలను లేవనెత్తుతున్న ప్రతిపక్ష నాయకులపై కేసులు సరికాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బిఆర్ఎస్ నేత గౌతమ్ ప్రసాద్ ను అరెస్ట్ చేయొద్దు అంటూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయడంతో జూబ్లీహిల్స్ పి ఎస్ లో గౌతమ్ ప్రసాద్ పోలీసుల ముందు హాజరయ్యారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిలదీస్తున్నందుకే తమలాంటి వారిపై కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# విశాఖలో గ్లాస్ బ్రిడ్జి

విశాఖపట్టణం, జూలై 19,

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకానికి ప్రత్యేక స్థానం ఉంది. అటు శ్రీకాకుళం నుంచి ఇటు అనంతపురం వరకు రోజుల తరబడి చూసి ఎంజాయ్ చేసే పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. వాటిని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుటోంది. అలాంటి అప్‌గ్రేడేషన్ ప్రక్రియలో వైజాగ్‌లో గ్లాస్ వంతెన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ ఆగస్టు 15 నాటికి పర్యాటకులకు కొత్త అనుభూతిని మిగల్చేందుకు సిద్ధమవుతోంది టూరిజం డిపార్టమెంట్. వైజాగ్ అంటే అందమైన బీచ్ మొదట గుర్తుకు వస్తుంది. తర్వాత కైలాసగిరి ఇలా ప్రతి ప్రదేశం మనల్ని మైమరిచిపోయేలా చేస్తాయి. ఇప్పుడు మరో స్పెషల్ అట్రాక్షన్ ఇందులో చేరింది. కైలాసగిరిలో ఏర్పాటు అవుతున్న గాజు వంతెన విశాఖకు మరింత హంగును తీసుకురానుంది. విశాఖపట్నం వెళ్లిన వాళ్లు బీచ్, కైలాసగిరికి వెళ్లిరాకుండా వారి టూర్ కంప్లీట్ కాదు. అందుకే ఆ ఆసక్తిని మరో ఎత్తుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా గ్లాస్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. కైలాసగిరి హిల్‌టాప్ అంటే టైటానిక్ వ్యూపాయింట్ సమీపంలో ఈ గాజు వంతెన నిర్మిస్తున్నారు. దీని పొడవు సుమారు 50 మీటర్లు ఉంటుంది. అంటే 167 అడుగులు అన్నమాట. పూర్తిగా పారదర్శక గాజుతో కూడిన కాంటిలివర్ టెక్నాలజీ ఆధారంగా నిర్మిస్తున్నారు. ఇది పూర్తి అయ్యి అందుబాటులోకి వస్తే దేశంలోనే అతి పెద్ద గాజు వంతెనగా రికార్డు సృష్టించబోతోంది. దీని కోసం ఆరు కోట్లు ఖర్చు చేస్తున్నారు. దీనికి మరిన్ని ఫ్వెంచ్‌లను జోడించేందుకు మరో రెండు కోట్లు అదనంగా ఖర్చు పెడుతున్నారు.ది పూర్తి అయితే దీనిపై నడిచి విశాఖ



అందాలను చూడొచ్చు. పూర్తిగా ట్రాన్స్‌పరెంట్ ఉండేలా ఏర్పాటు చేస్తున్నారు. భద్రతపరంగా కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీనిపై ఒకసారి 40 మంది వరకు నడవచ్చు. ఈ బ్రిడ్జిపై నడుస్తూ సముద్రతీరం, బీచ్‌లైనింగ్, హర్షవర్దన గిరి, సిటీని చూడవచ్చు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ గాజు వంతెన ఏర్పాటు చేస్తున్నారు. బిల్డింగ్ కోడ్, టెన్షన్ టెస్ట్, హైటెక్ బోల్టింగ్ వంటివి అమలు చేస్తున్నారు. సాహసోపేతమైన గేమ్స్ ఇష్టపడే వాళ్లకు జిప్‌లైన్, స్కైసైక్లింగ్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. జిప్ లైన్ 150 మీటర్ల పొడవు ఉంటుంది. దీనికి అనుబంధంగానే స్కైసైక్లింగ్ రెడీ అవుతుంది. గత ఏడాది నవంబర్‌లో పనులు మొదలు అయ్యాయి. ఈ వేసవికి అందుబాటులోకి తీసుకురావాలని చూశారు. కానీ అనుకున్నంత వేగంగా పనులు సాగలేదు. ఇప్పుడు ఆగస్టు 15 నాటికి పనులు పూర్తి చేసి నగర ప్రజలకు పర్యాటకులకు అందివ్వాలని చూస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ డ్రోన్ మార్ట్ పోర్టల్

విజయవాడ, జూలై 19,

ఏపీ సర్కార్ సరికొత్త సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్ డ్రోన్ మార్ట్ పోర్టల్ ప్రారంభించింది. ఈ పోర్టల్ ద్వారా వివిధ రకాల డ్రోన్ సేవలను అందిచనుంది. వ్యవసాయం,న్యాణ్ఘ, విపత్తు నిర్వహణ వంటి అంశాల్లో ఈ సేవలు ఉపయోగపడనున్నాయి. టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం.. డ్రోన్ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకు సంబంధించి ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ను సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. డ్రోన్ మార్ట్ ద్వారా వ్యవసాయం సహా వివిధ రంగాల్లో డ్రోన్ల ద్వారా సేవలు పొందేందుకు పోర్టల్‌ను ఏపీ డ్రోన్ కార్పోరేషన్ రూపొందించింది. ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ద్వారా వ్యవసాయం,న్యాణ్ఘ, విపత్తు నిర్వహణ వంటి అంశాల్లో ఈ పోర్టల్ ద్వారా సేవలు పొందవచ్చు. రైతులు తమ పొలాల్లో మందులు పిచికారీ చేయాలంటే డ్రోన్లు వినియోగిస్తున్నారు. డ్రోన్ల ద్వారా పంటల పర్యవేక్షణ కూడా చేపట్టవచ్చు. ఇలాంటి సేవలను పోర్టల్ ద్వారా సాధారణ రైతులూ వినియోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం ఇప్పుడు అందరికీ కల్పిస్తోంది. డ్రోన్లతో టెక్నాలజీని వినియోగించుకుని సర్వేలు చేపట్టడం, పెద్దఎత్తున పనులు చేపట్టే సందర్భంలో డ్రోన్లతో పర్యవేక్షించడం, సెక్యూర్టీ, మ్యాపింగ్ వంటి సేవలు డ్రోన్ల ద్వారా చేపట్టవచ్చు. ఈ తరహా సేవలను ఇకపై డ్రోన్ మార్ట్ ద్వారా పొందవచ్చు. డ్రోన్ మార్ట్ సేవలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ అందుబాటులోకి తెచ్చారు. డ్రోన్ సేవలు అవసరమైన వారికి సర్వీస్ ప్రొవైడర్లను డ్రోన్ మార్ట్ పోర్టల్ అందుబాటులోకి తెస్తుంది. ప్రభుత్వ విభాగాలను.. వివిధ సంస్థలను.. సర్వీస్ ప్రొవైడర్లను ఈ పోర్టల్ అనుసంధానం చేస్తుంది. సర్వీస్ ప్రొవైడర్లతో కస్టమర్లు సర్వీస్ ఛార్జీలపై సంప్రదింపులు జరిపే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిన సేవలతో పాటు.. ఈ పోర్టల్ భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. డ్రోన్ సేవలు సామాన్యులకు అందుబాటు ధరల్లో ఉండేలా చూస్తే.. మరింత ఆదరణ పెరుగుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

# 60 నియోజకవర్గాల్లో జనసేన పార్టీ ప్లాన్

విజయవాడ, జూలై 19,

జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకూ తనకు కేటాయించిన శాఖపై దృష్టి పెట్టిన పవన్ కల్యాణ్ ఇక పార్టీపై కూడా ఫోకస్ పెట్టాలని నిర్ణయించారు. పార్టీని బలోపేతం చేసే దిశగా పవన్ కల్యాణ్ అడుగులు ఇకపై ఉండనున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసి హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించారు. అయితే వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే జనసేన శ్రేణులను సిద్ధం చేసేందుకు జనసేనాని సిద్ధమవుతున్నట్లు సిద్ధమవుతుంది. ఇప్పటివరకూ గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ లపై పూర్తి స్థాయి పట్టు సాధించిన పవన్ కల్యాణ్ ఇక పార్టీని కూడా బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. పవన్ కల్యాణ్ ఎన్నికలకు ముందు నుంచి అగ్రిమెంట్లు చేసుకున్న సినిమాల షూటింగ్ లు కూడా దాదాపుగా పూర్తి కావచ్చాయి. వచ్చే నెలలో సినిమాల నుంచి కూడా పవన్ ఫ్రీ అవుతారు. దీంతో ఆయన ఇక పార్టీపై దృష్టి పెట్టి అత్యధిక నియోజకవర్గాల్లో ఒంటరిగా బలం పెంచుకుందామని డిసైడ్ అయ్యారు. కూటమిలో ఉంటూనే పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి 175 నియోజకవర్గాల నుంచి 225 నియోజకవర్గాలకు పెరుగుతుండటంతో జనసేన పొత్తులో భాగంగా పోటీ చేసే స్థానాల సంఖ్య కూడా పెరుగుతుంది. కనీసం ఈసారి అరవై స్థానాల్లో పోటీ చేయడానికి ఆయన సిద్ధమవుతున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది ఇందుకోసం సెప్టంబరు నెల నుంచి పార్టీ పై ఫోకస్ పెట్టాలని పవన్ కల్యాణ్ డిసైడ్ అయ్యారు. ప్రస్తుతం గెలిచిన 21 నియోజకవర్గాలతో పాటు మరో అరవై నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేసే దిశగా నిర్ణయాలు ఉంటాయని అంటున్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులను నియమించకుండా సర్వే ద్వారా ఎంపిక చేసిన కొన్ని



నియోజకవర్గాల్లో మాత్రమే ఇన్ ఛార్జులను నియమించి అక్కడ పార్టీని బలోపతేం చేసి, శ్రేణులతో తరచూ సమావేశాలు నిర్వహించాలని పార్టీ శక్తిని మరింత పెంచుకోవాలని చూస్తున్నారు. జనసేన పార్టీని విస్తృతం చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో జగన్ పార్టీని అధికారంలోకి రానివ్వకుండా చేసేందుకు ఇప్పటి నుంచే సన్నద్ధమవుతున్నారు జనసేనాని. అరవై నియోజకవర్గాల్లో ఇప్పటికే పవన్ కల్యాణ్ సర్వే చేయించినట్లు తెలిసింది. అందులో యాభై నియోజకవర్గాల్లో జనసేన బలంగా ఉన్నట్లు తేలింది. ఆ యాభై నియోజకవర్గాల్లో కొంచెం కష్టపడితే ఖచ్చితంగా గెలవవచ్చన్న భావనతో పవన్ కల్యాణ్ ఉన్నారు. అక్కడ సామాజికవర్గంతో పాటు యువత, అభిమానుల సంఖ్య కూడా ఎక్కువగా ఉండటంతో పాటు టీడీపీ, బీజేపీ కలిస్తే తమ గెలుపు ఖాయమని నమ్ముతున్నా?. అందుకే టీడీపీ తరహాలోనే వచ్చే సెప్టంబరు నెల నుంచి ఇంటింటికీ జనసేన కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో యాభై నియోజకవర్గాలకు ముందుగానే ఇన్ ఛార్జులను నియమించాలని భావిస్తున్నారు. నమ్మకమైన, నీతినీజాయితీలున్న వారిని ఇన్ ఛార్జులుగా ఎంపిక చేయడంతో పాటు అక్కడ పర్యటించేందుకు కూడా పవన్ కల్యాణ్ ప్లాన్ చేసుకుంటున్నారని తెలిసింది.

# ట్రాఫిక్ కష్టాలకు ఏఐ చెక్

విశాఖపట్టణం, జూలై 19,

విశాఖపట్నంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ సరికొత్త ఆలోచనతో ముందుకొచ్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పనిచేసే 'సారథి' వ్యవస్థను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించింది. ముఖ్యమైన కూడళ్లలో దీనిని పరిశీలించనున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణ, ఉల్లంఘనలు తగ్గించడంలో సహాయపడుతుందిఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. అదేనండీ కృత్రిమ మేధ. మనిషి మెదడు నుంచి ఉద్భవించిన గొప్ప ఆలోచన.. కత్తికి రెండువైపులా పదును ఉన్నట్లు ఏఐతో కూడా లాభాలతో పాటే నష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు చెప్తుంటారు. నష్టాల సంగతి పక్కనబెడితే ఏఐ సాయంతో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలని గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) సరికొత్త ఆలోచన చేస్తోంది. విశాఖపట్నంలో ట్రాఫిక్ నియంత్రణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పనిచేసే (సిస్టమేటిక్ ఆగ్మెంటెడ్ రేడియల్ ట్రాఫిక్ అండ్ హూప్ ఇండక్షన్) సింపుల్‌గా చెప్పాలంటే సారథి అనే వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. పైలెట్ ప్రాజెక్టు కింద ఈ విధానాన్ని ప్రారంభించినట్లు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఓ ప్రకటనలో వెల్లడించింది. ట్రాఫిక్ పోలీసుల సహకారంతో పైలెట్ ప్రాజెక్టుగా ఈ సారథిని జీవీఎంసీ అమలు చేయనుంది. ఐదు ప్రైవేట్ టెక్ కంపెనీల సాయంతో ముఖ్యమైన కూడళ్ల వద్ద సారథి విధానాన్ని పరీక్షించనున్నారు. ఏఐతో పనిచేసే సారథి వ్యవస్థలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్, రెడ్ లైట్ వయెలేషన్ డిటెక్షన్, ఫేసియల్ రికగ్నిషన్ సిస్టమ్ వంటి సాంకేతికతలు అందుబాటులో ఉన్నాయి. పైలెట్ ప్రాజెక్టు కింద ఒక నెల పాటు విశాఖలో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు.

## రోజా అవినీతి, అక్రమాలపై విచారణ జరపాలి

తిరుపతి

నగరి మాజీ మంత్రి రోజా ఎమ్మెల్యే భాను ప్రకాష్ పై ఆరోపణలు చేస్తున్నారు. గాలిలో గెలిచాడు.. గాలిలో కొట్టుకు పోతాడని అన్నారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ 45వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు. 2019లో రోజా కి 330 ఓట్లు మాత్రమే వచ్చాయని టీడీపీ నేతలు అన్నారు.

2019- 2024 వరకు ఎమ్మెల్యే గా మంత్రిగా, వివిధ పదవులు పొంది ఆమె మాత్రమే అభివృద్ధి చెందింది తప్ప నియోజకవర్గం అభివృద్ధి కాలేదన్నారు. ఆమె హయాంలో నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలు జరిగాయి. ఆమె అన్నదమ్ముల అభివృద్ధి చెందారు. ఏపీఐఐసీ చైర్మన్ గా ఏమి చేసిందో చెప్పాలి, కుటుంబ సభ్యులతో పంచుకుని దాచుకున్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, మైనింగ్, బియ్యం, ఇసుక, దోచుకొని దాచుకున్నారు. ఎమ్మెల్యేల గాలి భానుప్రకాష్ పై ఆరోపణలు తగవని అన్నారు.

కూటమి ప్రభుత్వం లో నియోజవర్గం అంతటా రోడ్లు వేసి అభివృద్ధి పనులు పూర్తి చేశాము. గతంలో జడ్పీటీసీ నిధులు రూ. 140 కోట్లలలో ఎంత తెచ్చావు.. నిధుల కోసం లేఖ రాసిన నిధులు రానివ్వకుండా అడ్డుపడింది. కూటమి ప్రభుత్వం జడ్పీటీసీ నిధులతో రూ. 1.20 కోట్లు తాగు నీటి కి తెచ్చామని అన్నారు.

రెండు కోట్లు నాబార్డు నిధులతో రోడ్డు వేస్తాము.. కేవలం నెల రోజుల్లో పనులు ప్రారంభమవుతాయి. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ 2వేల గురించి మాట్లాడారు.. ఆ రెండువేలు కమిషన్ తీసుకుని రోజా కుటుంబసభ్యులు నియోజకవర్గంలో అన్ని రకాల పనులు చేశారని ఆరోపించారు.

రోజా వాళ్ల అన్నమీదే కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని చెప్పింది మరచిపోయారు.. రోజా కుటుంబం 6నెలలు బాగా ఉంటారు.. మరో ఆరు నెలలు వీడి పోతారు.. ఆదాయం ఉంటే మళ్లీ కలుసుకుంటారు.. ఇలాంటి వారు గాలి భాను ప్రకాష్ కుటుంబ గురించి మాట్లాడుతున్నారు. నగరి అభివృద్ధి విషయంలో సలహాలు ఇస్తే సేకరిస్తాం..కాని ట్రోలింగే కోసం ఇష్టానుసారం మాట్లాడుతుందని విమర్శించారు. చెక్కులు తీసుకుని పాదిరేడువద్ద భూములు, టోల్ గేట్ వద్ద ఫారెస్ట్ భూమి అమ్ముకున్నారు. ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. .

## ఉప్పల్ స్టేడియం దగ్గర భారీ బందోబస్తు

ఉప్పల్

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్సియే) మీటింగ్ ఉండటంతో హై సెక్యూరిటీ ఏర్పాటు చేసారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అక్కడికి చేరుకున్నారు. 173 క్రికెట్ క్లబ్స్ సెక్రెటరీలకు మాత్రమే స్టేడియంలోకి అనుమతినిచ్చారు. గతంలో సస్పెండ్ చేసిన క్రికెట్ క్లబ్ సెక్రెటరీలకు అనుమతి లేదని హెచ్సియే తేల్చి చెప్పింది. అనుమతి ఉన్న క్రికెట్ క్లబ్ సెక్రెటరీలను మాత్రమే పోలీసులు లోనికి పంపించారు.

## విచ్చలవిడిగా బెల్ట్ షాపులు డి పట్టించుకోని ఎక్ఛేంజ్ అధికారులు

బ్రహ్మం గారి మఠం

బ్రహ్మంగారి మఠంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు అధికమవుతున్నాయని దీంతో ఏ సమయమైనా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని వారు అన్నారు. దీంతో మందుబాబులు పుణ్యక్షేత్రానికి వచ్చే యాత్రికులను భక్తులను సైతం ఇబ్బంది పెట్టే మందుబాబులు ఉన్నారని రోడ్ల మీద పడిపోవడం, గుడిలో పడిపోవడం వంటి జరుగుతున్నాయని వారన్నారు. కొంతమంది మచ్చలవిడిగా తాగి వచ్చేటువంటి యాత్రికులను నోటికి వచ్చినట్లు తిడుతూ వారిని బాధపెడుతున్నారని వారన్నారు. ఈ విషయాన్ని కూడా ఎక్ఛేంజ్ అధికారులకు తెలిసిన కూడా పట్టించుకోకపోవడం దారుణమని వారన్నారు. పుణ్యక్షేత్రంలో మద్యం అమ్మకాలు నిర్వహించకూడదనే నిబంధన ఉన్నప్పటికీ ఐదు రోడ్ల కుడలి లోనే బెల్ట్ షాపు లను పెట్టుకోవడానికి మండల, స్థానిక నాయకుల అండదండలతో అనుమతితోనే ఇష్టానుసారంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు,

**CHANGE OF NAME**

I, Seetharam Reddy Billa, husband of Kalpana Billa, residing at Flat-302, Aasritha Nilayam, Road No-4, Ganesh Nagar Colony, Nagole, Hyderabad, Pin code -500068 hereby declare that my wife's correct name is Mounika Billa, and the same should be considered for all official purposes including passport issuance. The earlier name Kalpana Billa may be treated as erroneous.

# మార్షల్ ఆర్ట్స్ లో రాజాధిరాజు బ్రూస్లీ -నేడు ఆయన వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

మార్షల్ ఆర్ట్స్ లో రాజాధిరాజు బ్రూస్లీ, అయన అమెరికాలో జన్మించి, హాంకాంగ్ లో పెరిగిన కరాటే యోధుడు, నటుడు. ఆయన్ను చాలామంది 20 వ శతాబ్దంలోనే ప్రఖ్యాతి గాంచిన యుద్ధ విద్యా ప్రవీణుడిగా, సాంస్కృతిక చిహ్నంగా భావిస్తారు.బ్రూస్ లీ 1964 లో లిండా ఎమెరీని వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఆయన కుమారుడు బ్రాండన్ లీ, కుమార్తె షానన్ లీ కూడా నటులే. తమ్ముడు రాబర్ట్ 1960వ దశకంలో హాంకాంగ్ ను ఒక ఊపు ఊపిన థండర్ బర్డ్స్ అనే సంగీత బృందంలో సభ్యుడు. బ్రూస్ లీ లో తన సినిమాల్లో చైనా సంప్రదాయాలను, జాతీయ గౌరవాన్ని ఎక్కువగా చూపించడం చేత చైనీయులు లీని అమితంగా అభిమానించేవారు. చైనీయుల సాంప్రదాయ క్రీడయైన కుంగ్ ఫూను లీ తన సినిమాల్లో ఎక్కువగా ప్రదర్శించేవాడు. బ్రూస్లీ నవంబరు 27, 1940 న కాలిఫోర్నియా రాష్ట్రంలోని శాన్ ఫ్రాన్సిస్కో అనే నగరంలో పుట్టి, హాంకాంగ్ లో పెరిగాడు. ఇతని అసలు పేరు లీ జూన్ ఫాన్. లీ జన్మించిన సంవత్సరం చైనీస్ క్యాలెండర్ ప్రకారం డ్రాగన్ సంవత్సరం. బ్రూస్ లీ 1973 వ సంవత్సరంలో ఎంటర్ ది డ్రాగన్ చిత్రంలో నటించాడు. కానీ, అతడు ఈ చిత్రం విడుదలకు ముందే చనిపోయాడు. అప్పటి మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు ఫిజికల్ కండిషనింగ్ కోసం ఎక్కువ



సమయం కేటాయించేవారు కాదని బ్రూస్ లీ అభిప్రాయపడేవాడు. అన్నిరకాలుగా ఫిట్ గా ఉండటం కోసం బాగా కసరత్తు చేసేవాడు. వింగ్ చున్ విధానంలోని వన్ ఇంచ్ పంచ్కి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చాడు. 1964లో జరిగిన లాంగ్ బీచ్ ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్‌షిప్‌లో మొట్టమొదటిసారి అతను ఈ పంచ్‌ని ప్రయోగించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. వస్తువుకు కేవలం ఒక అంగుళం దూరంలో చేతిని ఉంచి, కనురెప్ప కాలంలో బలమైన పంచ్‌ని విసరడం ఎలా సాధ్యమైందో ఎవరూ గుర్తించలేకపోయారు. చాలాకాలం ఈ విధానంపై అధ్యయనాలు జరిగాయి. చివరికి టెక్నిక్‌తో మాత్రమే ఇది సాధ్యమవుతుందన్న నిర్ధారణకు వచ్చారు. సహజంగా శక్తినంతా కూడగట్టుకొని, చేతిని బలంగా విసిరితే తప్ప బలమైన దెబ్బ తగలదు. కానీ, బ్రూస్ లీ మందంగా ఉండే చెక్కను సైతం వన్ ఇంచ్ పంచ్‌తో ముక్కలు చేసేవాడు. వస్తువుకు అతి సమీపం నుంచి కొడితే అంత బలమైన దెబ్బ తగులుతుందన్నది ఆశ్చర్యం కలిగించినా, అది అక్షరసత్యమని నిరూపించాడు బ్రూస్ లీ. ఇప్పుడు అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్‌లో వన్ ఇంచ్ పంచ్ ఒక భాగమైంది. అయితే, అపారమైన అనుభవం ఉన్నవారికే అది సాధ్యమవుతుంది. ఐదు దశాబ్దాల క్రితమే వన్ ఇంచ్ పంచ్ ని ప్రపంచానికి పరిచయం చేశాడు బ్రూస్ లీ. బ్రూస్ లీ గురించిన కొన్ని విశేషాలు తెలుసుకుందాం.. పీడ్ ఫైటింగ్ టెక్నిక్‌తో ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి బ్రూస్ లీ. 32 ఏళ్లకే చనిపోయిన ఈ మార్షల్ ఆర్టిస్ట్ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు.బ్రూస్ లీ ప్రైవేట్‌గా కుంగ్ ఫూ పాఠాలు చెప్పటానికి గంటకు 275 డాలర్లు వసూలు చేసేవాడు.ఫైటింగ్‌లో బ్రూస్ లీ చెయ్యి కనురెప్పపాటు కంటే వేగంగా కదులుతుంది. ఈ వేగాన్ని నిరూపించటం కోసం బ్రూస్ లీ ఓ టెక్నిక్ ప్రదర్శించేవాడు. ఓ వ్యక్తి తన చేతిలో నాణాన్ని ఉంచుకుని అరచేతిని మూసేలోగా బ్రూస్ లీ ఆ నాణాన్ని దొరకపుచ్చుకునేవాడు.ఒక అంగుళం దూరం నుంచే పవర్‌ఫుల్ పంచ్ ఇవ్వటంలో బ్రూస్ లీ నేర్పరి. 1973 జులై 20 న ఎంటర్ ది డ్రాగన్ సినిమాకు గోల్డెన్ హార్వెస్ట్ అనే స్టూడియోలో డబ్బింగ్ జరుగుతుండగా లీ ఆకస్మాత్తుగా కుప్పకూలిపోయాడు. మెదడు విపరీతంగా ఉబ్బిపోవడం దీనికి కారణం. వెంటనే లీని హాంకాంగ్ బాప్టిస్ట్ హాస్పిటల్ కు తరలించారు. అప్పటికీ బ్రూస్ లీ కోమాలోకి వెళ్ళిపోయారు. ఒక గంటలోనే చనిపోయాడు.

# టీటీడీలో పనిచేస్తున్న నలుగురు అన్యమత ఉద్యోగులు సస్పెండ్

తిరుపతి, జూలై 19టీటీడీలో పనిచేస్తున్న బి.ఎలిజర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ( క్వాలిటీ కంట్రోల్), ఎస్.రోసి, స్టాఫ్ నర్స్, బర్డ్ ఆసుపత్రి, ఎం.ప్రేమావతి, గ్రేడ్ -1 ఫార్మసిస్ట్ , బర్డ్ ఆసుపత్రి, అదేవిధంగా డా.జి.అసుంత. ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీ లలో విధులు నిర్వహిస్తున్న ఈ నలుగురు ఉద్యోగులను టిటిడి సస్పెండ్ చేసింది. సదరు నలుగురు ఉద్యోగులు క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తున్నారని అందుకు సంబంధించిన ఆధారాలు ,వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వారిని సస్పెండ్ చేయడం జరిగింది.సదరు ఆరోపణల నేపథ్యంలో టీటీడీ ఉద్యోగులు పనిచేస్తూ సంస్థ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని భావించడమేకాక, హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తూ భాధ్యతా రహితంగా వ్యవహరించడం జరిగింది .ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో సదరు నలుగురు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేయడం జరిగింది.

===========================

# శృంగారం కాదంటే భార్యకు విడాకులు ఇవ్వొచ్చు

ముంబై, జూలై 19,

: భార్య శృంగారానికి అంగీకరించకపోతే విడాకులు ఇవ్వొచ్చని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. ఇదే కారణంతో విడాకుల కోసం పిటిషన్ వేసిన ఓ వ్యక్తి అభ్యర్థనను అనుమతిస్తూ కుటుంబ కోర్టు ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింద భర్తతో శారీరక సంబంధాన్ని తిరస్కరించడం , అతనికి వివాహేతర సంబంధం ఉందని అనుమానించడం క్రూరత్వానికి సమానమని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. విడాకులు ఇచ్చేందుకు ఇది కూడా ఒక కారణం అని తెలిపింది. కుటుంబ కోర్టు విడాకుల ఉత్తర్వును సవాలు చేస్తూ ఒక మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను తోసి పుచ్చింది. జస్టిస్ రేవతి మోహితే , నీలా గోఖలేలతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం ఆ మహిళ ప్రవర్తనను ఆమె భర్తపై "క్రూరత్వం"గా భావించవచ్చని పేర్కొంది. విడాకుల కోసం వ్యక్తి అభ్యర్థనను అనుమతిస్తూ కుటుంబ కోర్టు ఉత్తర్వు ఇచ్చింది. దీన్ని కొట్టివేయడంతో పాటు తనకు నెలవారీ రూ. లక్ష భరణం చెల్లించాలని ఇప్పించాలని కోర్టులో మహిళ వాదించింది. ఈ జంట 2013లో వివాహం చేసుకున్నా. కానీ డిసెంబర్ 2014లో విడివిడిగా జీవించడం ప్రారంభించారు. 2015లో, ఆ వ్యక్తి క్రూరత్వం కారణంగా విడాకులు కోరుతూ పూణేలోని కుటుంబ కోర్టును ఆశ్రయించాడు. కుటుంబ కోర్టు విడాకులు మంజూరు చేసింది. ఆ మహిళ తన పిటిషన్‌లో తన అత్తమామలు తనను వేధించారని ఆరోపించింది. అయితే తనకు తన భర్తపై ప్రేమ ఉందని, అందుకే వివాహం ముగియాలని కోరుకోవడం లేదని పేర్కొంది.కానీ శారీరక సాన్నిహిత్యాన్ని తిరస్కరించడం, వివాహేతర సంబంధాలు కలిగి ఉన్నాడని అనుమానించడం, తన కుటుంబం, స్నేహితులు, ఉద్యోగుల ముందు తనను ఇబ్బంది పెట్టడం ద్వారా మానసిక వేదనకు గురిచేయడం వంటి అనేక కారణాల వల్ల తాను క్రూరత్వాన్ని అనుభవించానని ఆ వ్యక్తి కోర్టుకు తెలిపారు. భర్తకు ప్రత్యేక వైకల్యం ఉన్న సోదరి ఉంది. ఆ మహిళ ఉదాసీనంగా కూడా అతనికి , అతని కుటుంబ సభ్యులకు బాధను కలిగిస్తుందని కోర్టు పేర్కొంది. మహిళ పిటిషన్‌ను తోసిపుచ్చిన కోర్టు, దంపతుల మధ్య వివాహం చెడిపోయిందని, సరిదిద్దుకునే అవకాశం లేకుండానే విచ్ఛిన్నమైందని పేర్కొంది. విడాకులు మంజూరు చేస్తూ కుటుంబ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది.

# గేమ్ ఛేంజర్‌గా రింగ్ రైలు

హైదరాబాద్, జూలై 19

కేంద్రంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక, నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక.. రహదారులు, రైలు మార్గాల విస్తరణ, రవాణా సౌకర్యం మెరుగుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అనేక జాతీయ రహదారులు నిర్మించారు. ఇంకా నిర్మాణలో అనేక రహదారులు ఉన్నాయి. ఇక రైలు మార్గాల విస్తరణ కూడా జరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణలో కూడా రహదారులు, రైలు మార్గాల విస్తరణ జరుగుతోంది. తాజాగా. హైదరాబాద్ చుట్టూ రింగ్ రైలు మార్గాన్ని నిర్మించే ప్రాజెక్టు, దేశంలోనే మొట్టమొదటి రకం ప్రయత్నంగా గుర్తింపు పొందింది. ఇటీవల పూర్తయిన ఫైనల్ లొకేషన్ సర్వేతో, ఈ ప్రాజెక్టు దిశగా కీలక అడుగు పడింది. సికింద్రాబాద్ నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లే ఆరు రైలు మార్గాలతో అనుసంధానం కానున్న ఈ ప్రాజెక్టు, రాష్ట్ర రవాణా వ్యవస్థను విప్లవాత్మకంగా మార్చనుంది.హైదరాబాద్ చుట్టూ నిర్మించే ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు రాష్ట్ర రవాణా వ్యవస్థను మార్చివేయనున్న ఒక గేమ్?ఛేంజర్. ఈ 536?564 కిలోమీటర్ల పొడవైన రైలు మార్గం, సికింద్రాబాద్ నుంచి విజయవాడ, గుంటూరు, వరంగల్, నిజామాబాద్, మెదక్, ముంబై, వికారాబాద్ వంటి ఆరు కీలక రైలు మార్గాలతో అనుసంధానం కానుంది. దేశంలోనే మొట్టమొదటి రింగ్ రైలు ప్రాజెక్టుగా, ఇది హైదరాబాద్‌లోని ప్రధాన రైల్వే స్టేషన్లపై ఒత్తిడిని తగ్గించడంతో పాటు, చుట్టుపక్కల జిల్లాలకు సమర్థవంతమైన కనెక్టివిటీని అందిస్తుంది.ఈ ప్రాజెక్టు 8?10 జిల్లాలను (మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, యాదాద్రి?భువనగిరి, సిద్దిపేట, జనగామ, కామారెడ్డి) కలుపుతూ, కొత్త రైల్వే స్టేషన్ల నిర్మాణంతో ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుంది. ఇది స్థానిక వ్యవసాయ, వ్యాపార, విద్య, ఆరోగ్య, పర్యాటక రంగాలను బలపరుస్తుంది, రైస్, మొక్కజొన్న, పత్తి, పసుపు వంటి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఊతమిచ్చే అవకాశం ఉంది. ఈ రైలు మార్గం ప్రధానంగా గూడ్స్ రైళ్లను సికింద్రాబాద్, హైదరాబాద్, నాంపల్లి స్టేషన్ల గుండా వెళ్లకుండా ఇతర రూట్లలోకి మళ్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనివల్ల ఈ స్టేషన్లపై ఒత్తిడి తగ్గి, సరుకు రవాణా సమర్థత పెరుగుతుంది. సిమెంట్, క్లింకర్ వంటి పరిశ్రమలకు ఈ మార్గం ఒక వరంగా మారనుంది.దక్షిణ మధ్య రైల్వే మూడు ఎలైన్మెంట్ ఆప్షన్లను ప్రతిపాదించింది, వీటిలో ఆప్షన్?2 జనగామ, కామారెడ్డి జిల్లాలను కూడా కలుపుతుంది. ఈ ఆప్షన్లు వివిధ జిల్లాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడ్డాయి, తుది ఎలైన్మెంట్ ఖరారు కోసం విశ్లేషణ జరుగుతోంది. ఈ ప్రాజెక్టు హైదరాబాద్‌లోని రద్దీని తగ్గించడంతో పాటు, రీజనల్ రింగ్ రోడ్‌తో సమన్వయంతో కొత్త శివారు పట్టణాలు, పారిశ్రామిక జోన్ల అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఇది రాష్ట్రంలోని సామాజిక?ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేస్తూ, హైదరాబాద్‌ను ఒక ప్రపంచ స్థాయి నగరంగా మరింత బలోపేతం చేస్తుంది.

# కవితను వాస్తు దోషం పీడిస్తోందా

హైదరాబాద్, జూలై 19,

ఇంటి వాస్తు.. ఇది చాలామంది నమ్మకం. ఈ వాస్తు బాగుంటేనే మనకు మంచి జరుగుతుంది అని.. తాము చేసే అన్ని కార్యక్రమాలలో విజయం సాధిస్తామని నమ్ముతూ ఉంటారు. అందులో ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన ఎమ్మెల్సీ కవిత కూడా వాస్తు మార్పులు చేయిస్తున్నారు. గతంలో ఎంపీగా ఉన్న సమయంలో ఆవె హైదరాబాదులో గాంధీనగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండేవారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా కవితకు సరైన నివాసం లేదు. అప్పటి ఎన్నికల్లో ఆమె తన సిట్టింగ్ స్థానం అయిన నిజామాబాద్ పార్లమెంటు నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత బంజారాహిల్స్‌లోని నంది నగర్‌లో సొంత ఇంటిని నిర్మించుకున్నారు కవిత. అయితే ఆ ఇంట్లోకి వెళ్లిన నాటి నుంచి ఆమెకు సరిగ్గా కలిసి రాలేదని ప్రచారం జరుగుతుంది. దాదాపు రెండు సంవత్సరాల పాటు దగ్గరుండి ఎంతో ఇష్టంగా కట్టించుకుని ఇంట్లోకి గృహప్రవేశం చేసిన కవితకు.. ఆ తర్వాత నుంచి ఇబ్బందులు మొదలయ్యాయని ఆమె అనుచరులు చెబుతూ ఉంటారు. ఆ ఇంట్లోకి వచ్చిన నాటి నుంచి ఈడి కేసులు, సిబిఐ కేసులతో ఆమె సతమతమైంది. నందినగర్‌లోని తన ఇంట్లో ఉన్న సమయంలోనే ఈడి అధికారులు ఆమెను అరెస్టు చేసి ఢిల్లీకి తీసుకెళ్లారు. ఆ తర్వాత దాదాపు ఆరు నెలపాటు జైలు జీవితం గడిపిన కవిత ..మళ్లీ అదే ఇంటికి వచ్చారు. జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత పార్టీ కార్యక్రమాల్లో ఆమెకు స్థానం దక్కడం లేదని కొంత నిరాశకు గురై తన తండ్రికి లేఖ రాశారు కవిత. తర్వాత పార్టీని, కేటీఆర్‌ని, హరీష్ రావుని ఇన్ డైరెక్ట్‌గా విమర్శిస్తూ వస్తున్నారు.అయితే కవిత ఇంతలా విమర్శలు చేస్తున్నా? బిఆర్ఎస్ అగ్ర నేతలతో పాటు అందరూ లైట్ తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కవిత ఓ సిద్ధాంతి సూచనల మేరకు వాస్తు మార్పులకు సిద్ధమయ్యారు. నెల క్రితమే తన ఇంటి పక్కనే ప్రారంభించిన తెలంగాణ జాగృతి కార్యాలయంలో కూడా వాస్తు మార్పులు చేపట్టారు. ప్రధానంగా ఆమె ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి ముందు గోడను తొలగించారు. ఈ మధ్యకాలంలోనే పూజ కార్యక్రమాలు పూర్తి చేసి మొదలుపెట్టిన జాగృతి కార్యాలయం ఎంట్రెన్స్ కూడా పక్కకు మార్చారు. ఇక ప్రస్తుతం ఆమె నివాసం ఉంటున్న ఇంట్లోకి ప్రవేశించే ప్రధాన ద్వారాన్ని పక్కకు మార్చుతున్నారు. ఇప్పుడు వాయువ్య మూలలో ఉన్న ప్రధాన ద్వారాన్ని ఇంటి మధ్యలోకి మారుస్తున్నారు. పైన ఉన్న ఇల్లు సింహద్వారానికి ఎదురుగా.. ఈ ప్రధాన ద్వారం వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా తన ఇంట్లో నుంచి జాగృతి కార్యాలయంలోకి వెళ్లడానికి కూడా ప్రత్యేక ద్వారాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఆషాడ మాసం పూర్తయి? శ్రావణమాసం వచ్చేలోపు ఈ వాస్తు మార్పులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు ఎమ్మెల్సీ కవిత.ఇప్పుడు తనకు మంచి జరగడం లేదని.. త్వరలో తనకు మంచి రోజులు రాబోతున్నాయని చెబుతున్నారు ఎమ్మెల్సీ కవిత. ఇంటి వాస్తు బాగా లేకపోవడం వల్లే ఇబ్బందుల పాలవుతుందని కవిత అనుచరులు కూడా అనుకుంటున్నారు. నిజంగా వాస్తు దోషమే కవితకు బ్యాడ్ డేస్ తీసుకొచ్చిందా.. తాజా మార్పులతో మళ్లీ ఆమె ట్రాక్‌లోకి వస్తారా..? లెట్స్ వెయిట్ అండ్ సీ.

# చందునాయక్ మృతిలో కొత్త ట్విస్ట్...

హైదరాబాద్, జూలై 19

హైదరాబాద్ మలక్‌పేట్‌లోని సిపిఐ రాష్ట్ర నాయకుడు చందునాయక్ ను ఈనెల 15వ తేదీన శాలివాహన పార్క్ వద్ద తుపాకీతో కాల్చిచంపారు దుండగులు. బహిరంగ ప్రదేశంలో గన్ ఫైరింగ్ ను సీరియస్ గా తీసుకున్న తెలంగాణ పోలీసులు కేసు విచారణను వేగవంతం చేశారు. చందునాయక్ హత్య కేసులో నిందితులను గాలించేందుకు 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. తాజాగా కీలక విషయాలు వెలుగుచూస్తున్నాయి. చందునాయక్ హత్య వెనుక వివాహేతర సంబంధం ఉందని మొదట్లో అనుమానించారు, కానీ వివాహేతర సంబంధ కారణం కాదని తాజా విచారణతో క్లారిటీకి వచ్చినట్లుగా తెలుస్తోంది. చందునాయక్ తో సన్నిహితంగా ఉండే మాజీ మావోయిస్టు రాజేష్ తో ఏర్పడ్డ విభేదాలే హత్యకు కారణమని భావిస్తున్నారు. కుంట్లూరు వద్ద ఉన్న భూమిలో పేదల గుడిసెలు ఏర్పాటు చేసేందుకు చందునాయక్ సహకరించాడు. అదే ప్రాంతంలో చందునాయక్ తోపాటు రాజేష్ సైతం గుడిసెలు ఏర్పాటు చేసుకోవడంతోపాటు, పేదలను బెదిరించి చందాలు ఏర్పాటు చేస్తున్నాడని గుర్తించిన చందునాయక్ ఇదే విషయాన్ని పార్టీ ముఖ్యనేతలకు పిర్యాదు చేశాడు. దీంతో రాజేష్ ను పార్టీ నేతలు మందలించినట్లుగా సమాచారం.పార్టీ నేతలకు తనపై ఫిర్యాదు చేయడంతోపాటు మామూళ్ల వసూళ్లకు చందునాయక్ అడ్డుపడుతున్నాడని భావించిన రాజేష్ కక్ష పెంచుకున్నాడు. చందునాయక్ ను హత్య చేసేందుకు వారం రోజులపాటు రెక్కీ నిర్వహించినట్లు సమాచారం. రాజేష్ తోపాటు అదే ప్రాంతానికి చెందిన తన సన్నిహితులు సుధాకర్, బాషా, శివతో పాటు మరో ఐదుగురు వ్యక్తులు ఈ హత్యకు సహకరించినట్లుగా తెలుస్తోంది. హత్యలో కీలకంగా వ్యవహరించిన మరో నిందితుడు ఏడుకొండలు కాల్ డేటాను పరిశీలించిన పోలీసులు మిగతా నిందితుల కోసం గాలింపు చేపట్టారు. హత్య జరిగిన నాటి నుంచి యాదిరెడ్డి, రవిచంద్రాచారి పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది.కంట్లూరు గుడిసెల వివాదంలో రాజేష్ అండ్ గ్యాంగ్ తో విభేదాలు తారాస్థాయికి చేరడంతో అంతా ఏకమై చందునాయక్ ను హతమార్చేందుకు కుట్రపన్నినట్లుగా తెలుస్తోంది. హత్యకు ముందురోజు రాత్రి నిందితుల ఫోన్లన్నీ స్విచ్ ఆఫ్ చేయడంతోపాటు హత్యకు ప్లాన్ చేసిన రోజున , ముందుగా ఇంటివద్దే చందునాయక్ ను కాల్చి చంపేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ఇంటివద్ద రెక్కీ నిర్వహించారు. వీరిలో ప్రధాన నిందితుడైన మాజీ మావోయిస్టు రాజేష్ ను గమనించిన చందునాయక్ భార్య , ఇదే విషయాన్ని భర్తకు చెప్పింది. ఇంటి వద్ద రాజేష్ తిరుగుతున్నాడని, అయితే తనను పబ్లిక్ ప్లేస్ లో ఎవరేమీ చేయలేరని చెప్పిన చందునాయక్ లైట్ తీసుకున్నాడు. అయితే ఇంటి వద్ద హత్య చేసేందుకు అవకాశంలేకపోవడంతో వెనుక కారులో ఫాలో అయ్యారు. శాలివాహన పార్క్ వద్దకు చేరుకోగానే తుపాకీతో కాల్చి చంపి పారారయ్యారు. హత్యలో నలుగురు నిందితులు ప్రత్యక్షంగా పాల్గొంటే, మరో ఐదుగురు హత్యకు స్కెచ్ వేయడంతోపాటు ఎప్పటికప్పుడు చందునాయక్ కదలికలపై సమాచారం అందించేవారు. చందునాయక్ ను పార్క్ వద్ద తుపాకీతో కాల్చిన వెంటనే చనిపోయాడని నిర్ధారించుకుని అక్కడి నుంచి ఓక్యాబ్ లో ఉప్పల్ వరకూ వెళ్లిన నిందితులు, ఉప్పల్ నుంచి బస్సులో చౌటుప్పల్ వెళ్లినట్లుగా తెలుస్తోంది. క్యాబ్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని విచారించిన పోలీసులు, డ్రైవర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా నిందితుల కాల్ డేటా, సెల్ టైవర్ లొకేషన్, తప్పించుకున్న మార్గంలోని సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే 4గురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు మరో ఐదుగురు నిందితుల ఆచూకీ గుర్తించినట్లుగా సమాచారం.

# కవిత ప్లాన్ ఏంటీ...

నిజామాబాద్, జూలై 19,

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజకీయ భవితవ్యం అగమ్యగోచరంగా మారింది. తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో కలకలం సృష్టించాయి. దీంతో ఆధిపత్యపోరులో ఎవరి వైపు ఎవరుంటారనే చర్చ ప్రస్తుతం ఊపందుకుంది. బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్స్ ను సమర్థిస్తూ సంబరాలు చేసుకోవడం, దాన్ని ప్రశ్నిస్తూ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై చెలరేగిన దుమారం, ఆవిషయంలో పార్టీ తనకు మద్దతు ఇవ్వకోవడంపై ఆమె నర్మగర్భ వ్యాఖ్యలు చేయడంతో పరిస్థితి ఇంకా ముదిరింది. అయితే తాను పార్టీలో ఉండలేక, మరో పార్టీలో చేరలేక, కొత్త పార్టీ పెట్టలేక అంతర్గత మథనం కొనసాగుతోంది.తెలంగాణ ఉద్యమంలో టీఆర్ఎస్ పార్టీకి అనుసంధానంగా ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతి పేరుతో సాంస్కృతిక భూమిక నిర్వహించారు. తదనంతరం కేటీఆర్ రాజకీయ రంగప్రవేశంతో పార్టీలో తన ప్రాభవం తగ్గినట్లు భావిస్తున్నారు. పార్టీ ప్రధాన నిర్ణయాల్లో ప్రముఖ పాత్ర నిభాయించిన ఆమె తండ్రి ఇచ్చిన బలంతో ఎదురులేని శక్తిగా పార్టీలో ఎదిగారు. పార్టీ పరిస్థితుల గురించి గ్రౌండ్ రియాలిటీస్ తెలిసిన కవిత కు పెద్దాయన కేసీఆర్ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారని చెబుతారు. అయితే రెండో టర్మ్ ఎన్నికల సందర్భంగా తిరిగి పోటీ చేసిన కవిత అదే పార్లమెంట్ పరిధిలో ఓటమి చవిచూడడం పార్టీలో ప్రాధాన్యత విషయంలో వెనుకబడ్డారు. ఆ సమయంలో కేటీఆర్ వర్గం ఆయన్ను ముఖ్యమంత్రి చేసే అవకాశాలున్నాయని అంతర్గతంగా ప్రచారం చేయడం. మీడియా కూడా ఆ విషయాన్ని హైప్ చేయడంతో దాదాపు నెల రోజుల పాటు అంతర్గతంగా పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు పార్టీ శ్రేణుల అభిప్రాయాన్ని సేకరించే పనిలో పడిన కేసీఆర్ ఒక్కసారిగా యూటర్న్ తీసుకొని ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టాలని, ఎవరు ఈ విషయంపై మాట్లాడినా చర్యలు ఉంటాయని హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది. అయితే ఈ విషయంలో కవిత, కేసీఆర్ ను ప్రభావితం చేసి ఉండవచ్చని కూడా కథనాలు వెలువడ్డాయి. కేటీఆర్ ఆ సమయంలో సీఎం కాకుండా అడ్డుగా నిలిచింది కవితనే అని కూడా పార్టీ వర్గాల్లో చర్చ జరిగింది. కవిత మొదటిసారి నిజామాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచిన తరువాత ఆ పార్లమెంట్ పరిధిలో ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు ఆమెకుఏర్పడిన తరువాత మద్దతుగా నిలిచారు. ఆ తరువాత పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ ను నియమించి పార్టీ పగ్గాలు పగ్గాలు అప్పగించడం, ఆ తరువాత ఎన్నికలో పార్టీ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే.అయితే ఎంపీ ఎన్నికల్లో తన ఓటమికి పార్టీ నాయకులే కారణమని అనుచర, సహచర వర్గాలతో వ్యాఖ్యానించడం. తరువాత లిక్కర్ కేసులో ఉచ్చు బిగుసుకొని జైలు పాలవ్వడంతో జరిగింది. అయితే జైలు నుంచి తిరిగి వచ్చిన తరువాత కవిత మౌనంగా ఉ ంటుందని భావించారు. కానీ అందుకు విరుద్ధంగా జాగృతి నాయకులను తిరిగి కార్యోన్ముఖులను చేస్తూ తన ప్రాభవాన్ని చాటుకునే ప్రయత్నంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం పనిగా పెట్టుకున్నారు.కార్యక్రమాలకు బిఆర్ఎస్ నాయకులు హాజరుకాకపోవడంతో కూడా పార్టీలో తనకు వ్యతిరేకంగా కుట్ర జరుగుతోందని పసిగట్టి, తండ్రి కేసీఆర్ కు పార్టీ పరిస్థితిపై సూచనలు అందిస్తూనే, పార్టీలో తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ లేఖ రాయడం, ఆ లేఖ మీడియాకు బహిర్గతం కావడం, ఈ విషయంపై ఆమె సీరియస్ గా కేసీఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయని మీడియా ముందు వ్యాఖ్యానించడం సంచలనంగా మారింది. ఒక సమయంలో కవిత కొత్తపార్టీ పెడుతుందని ప్రచారం జరిగింది. తనకు వ్యతిరేకంగా ప్రచారం చేసేందుకు పార్టీలోని బలమైన శక్తులు ప్రయత్నం చేస్తున్నట్లు గ్రహించిన ఆమె ఇంకా దూకుడు ప్రదర్శిస్తూ, మరికొన్ని కార్యక్రమాలను తీసుకున్నారు. కానీ ఆమె దూకుడును తట్టుకోలేకనే ఆమె కాళ్ళలో పార్టీ పెద్దలే కట్టే పెడుతున్న ఈ సమయంలో కవిత ఏం నిర్ణయం తీసుంటుందోననే చర్చ, ఊహాగానాలు కుప్పలు, తెప్పలుగా వినిపిస్తున్నాయి.

## యూరియా.. ఏదయా...!

వైరా

: ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే అన్నదాతలకు యూరియా కష్టాలు మొదలయ్యాయి. యూరియా ఎదయా అంటూ నిలదీతల పర్వం ప్రారంభమైంది. వైరా మండలంలోని పాలడుగు గ్రామంలో యూరియా కోసం రైతులు శనివారం ఉదయం ఆందోళనకు దిగారు. ఈ గ్రామంలోని సొసైటీకి సంబంధించిన గోదాము శిథిలావస్థకు చేరింది. దీంతో ఈ గోదాములో యూరియా నిల్వచేసే పరిస్థితి లేకుండా పోయింది. ఇటీవల ఈ గ్రామానికి మూడు లారీల యూరియా కేటాయించారని రైతులు చెబుతున్నారు. అయితే యూరియా నిల్వచేసే స్థలం లేదని ఆ మూడు లారీల యూరియాను పక్కనే వున్న గొల్లపూడి గ్రామానికి తరలించారని రైతులు పేర్కొంటున్నారు. తమ గ్రామం పేరుతో వచ్చిన యూరియాని



గొల్లపూడి తరలించినప్పుడు తమకు కనీస సమాచారం ఇవ్వలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొల్లపూడిలో యూరియా పంపిణీ చేస్తున్నామని తమ గ్రామంలో కనీసం చాటింపు కూడా వెయ్యలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మూడు లారీల యూరియా ఎవరికి ఎప్పుడు ఎక్కడ పంపిణీ చేశారంటూ రైతులు నిలదీస్తున్నారు. శనివారం ఉదయం పాలడుగు గ్రామానికి ఒక లారీ లోడ్ యూరియా సరఫరా చేశారు. దీంతో యూరియా కోసం గ్రామంలోని రైతులందరూ ఒక్కసారిగా ఎగబడ్డారు. అయితే రైతులందరికీ యూరియా సరిపడే పరిస్థితి లేకపోవడంతో ఆందోళనకు దిగారు. సొసైటీ గోదాము వద్ద రైతులు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఒక్క లారీ లోడ్ యూరియా తమ గ్రామానికి ఎలా సరిపోతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మూడు రోజుల క్రితం వచ్చిన మూడులోడ్ల లారీలను గ్రామంలోని రైతులకు పంపిణీ చేయకుండా ఎందుకు ఇతర గ్రామానికి తరలించాలని ప్రశ్నిస్తున్నారు. ఒక దశలో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఒకటి రెండు రోజుల్లో మరో లారీ యూరియాను గ్రామానికి తీసుకువస్తామని సంబంధిత సిబ్బంది చెప్పటంతో రైతులు శాంతించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సరిపడా యూరియా సరఫరా చేయకపోవడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత వారం రోజుల నుంచి రైతులకు యూరియా కష్టాలు మొదలయ్యాయి. జిల్లాలోని సొసైటీలో ప్రభుత్వం నిర్ణయించిన రూ.266.50 యూరియా బస్తాను విక్రయిస్తున్నారు. అయితే ప్రైవేటు డీలర్లు మాత్రం 350 నుంచి 400 రూపాయలకు బ్లాక్ లో యూరియాని విక్రయిస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు

# హుస్నాబాద్ లో 'స్టీల్ బ్యాంక్'

కరీంనగర్, జూలై 19,

సరికొత్త కార్యక్రమానికి పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించి దిశగా అడుగు వేసింది. స్టీల్ సామాగ్రి వాడకం తప్పని సరి చేసేలా వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలను అప్పగించింది. ప్లాస్టిక్?.. ప్రతి ఒక్కరి జీవితంలో విడదీయలేని భాగంగా మారిపోయింది. ఆహార పదార్థాలు, పానీయాలను ప్యాక్ చేయటం దగ్గరి నుంచి ప్రతి వస్తువు తయారీలోనూ దీన్ని వాడుతున్నారు. ఓవైపు ప్లాస్టిక్ తో అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నప్పటికీ? పరిస్థితుల్లో పెద్దగా మార్పులు రావటం లేదు. ముఖ్యంగా ఫంక్షన్ల వేళ? సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తెగ వాడేస్తున్నారు. తద్వారా ఆరోగ్యానికి కాదు? పర్యావరణ సమస్యలు కూడా రెట్టింపవుతున్నాయి.రోజురోజూ ప్లాస్టిక్ కాలుష్యం పెరిగిపోతున్న నేపథ్యంలో?. పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. స్టీల్ సామాగ్రి వాడకం తప్పని సరి చేసేలా వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా హుస్నాబాద్ నియోజవర్గ పరిధిలోని 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలను అప్పగించింది.ఇక నుంచి నియోజకవర్గ పరిధిలో జరిగే పెళ్ళిళ్ళు, శుభకార్యాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించే దిశగా ముందుకెళ్లనున్నారు. వీటికి బదులుగా స్టీల్ సామాగ్రిని వాడేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ స్టీల్ బ్యాంక్ లో?. టిఫిన్ ప్లేట్స్,లంచ్ ప్లేట్స్ ,వాటర్, టీ గ్లాస్ లు, కప్స్, డిష్ లు ,బకెట్లు , చెంచాలు ,వంటలకు అవసరమైన గిన్నెలు తదితర వస్తువులు అందుబాటులో ఉంటాయిప్లాస్టిక్‌కు బదులు స్టీల్ వాడకాన్ని ప్రోత్సహించే దిశగా ఈ స్టీల్ బ్యాంకులు పని చేస్తాయి. మంత్రి పొన్నం చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ద్వారా ప్రజా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజారోగ్యం దిశగా ఈ తరహా కార్యక్రమం చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారుతెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారికి స్వాగతం. హుస్నాబాద్ నియోజకవర్గం గ్రామీణ ప్రాంత నియోజకవర్గం. ఇక్కడ 160 గ్రామాలు ఉన్నాయి. 270 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నాం.. అందులో 500,400,300 కిట్స్ ఉన్నాయి. ఈ జిల్లా ఆదర్శంగా ఉండాలని స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాను. నా నియోజకవర్గంలో ఎవరూ అనారోగ్యం బారిన పడకుండా ఉండాలని స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాను'' అని చెప్పుకొచ్చారు."340 హోటల్ లలో 3400 స్టీల్ గ్లాస్ లు పంపిణీ చేశాం. 74 వేల రైస్ ప్లేట్స్ ఈ నియోజకవర్గంలో పంపిణీ చేస్తున్నాం. నియోజకవర్గం ప్లాస్టిక్ రహితంగా ఉండాలని అధికారులను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ నిషేధించేలా స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాం. ప్లాస్టిక్ దూరం పెడితే మీరు అనారోగ్యాలను దూరం పెట్టినట్టే. నన్ను ఆశీర్వదించి గెలిపించిన మీకు అండగా ఉంటా. మట్టి పత్రాలు ప్రోత్సహించే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. ప్లాస్టిక్ వాడడం మంచిది కాదు అని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు చూపించాలి" అని మంత్రి పొన్నం వివరించారు. ప్లాస్టిక్ ను దూరం పెడితేనే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్లాస్టిక్ ను దూరం పెట్టేలా మంత్రి పొన్నం ప్రభాకర్ స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని ప్రశంసించారు. పర్యావరణాన్ని మనమే కాపాడుకోవాలని పిలుపునిచ్చారు."ప్లాస్టిక్ తో మనకు ఇబ్బందులు వస్తాయి. కాన్సర్ తో పాటు ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. కరోనా తరువాత ఆరోగ్యం మీద చాలా అవగాహన వచ్చింది. ఒకే సారి 70 వేల మంది తినేలా ఈరోజు స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మన కంటే ముందు తరం వారు చాలా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకున్నారు. వారి చాలా ఆరోగ్యంగా ఉన్నారు" అని మంత్రి సురేఖ గుర్తు చేశారు."ప్లాస్టిక్ వందల సంవత్సరాలు భూమిలో కలిసిపోవు. భూమి ,నీటి కాలుష్యాన్ని చేస్తాయి. మురుగు నీరు వెళ్లకుండా అడ్డుపడుతుంటాయి. మీ ఆకలి తన ఆకలి అనుకొని సేవ చేసే వ్యక్తి పొన్నం ప్రభాకర్. వారి నాన్న పేరు మీద స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నారు. మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేయటం దుర దృష్టితో ఆలోచించిన వ్యక్తి. ఇక నుండి ప్లాస్టిక్ మేము ముట్టుకోము అని మహిళలకు ప్రమాణం చేయాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను మన జీవితంలో నుండి దూరం చేయాలి" అని మంత్రి కొండా సురేఖ కోరారు.

# చిట్ చాట్ చిటపటలు

హైదరాబాద్, జూలై 19,

తెలంగాణ రాజకీయాలకు చిట్‌చాట్ మంటలు అంటుకున్నాయి. గంజాయ్ బ్యాచ్ అంటూ అధికారపక్షం విపక్షాన్ని టార్గెట్ చేస్తుంటే? డైవర్ట్ రాజకీయాలు అస్సలొద్దు. దమ్ముంటే నిరూపించూ అంటూ విపక్షం అధికార పార్టీకి సవాల్ విసురుతోంది. అసలే తెలంగాణ రాజకీయాలు బనకచర్ల ఇష్యూతో భగభగ మండుతున్నాయి. ఇప్పుడు అగ్నికి ఆజ్యం అన్నట్లుగా చిట్‌చాట్ చిటపటలు కూడా అంటుకున్నాయి. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో మాజీ మంత్రి కేటీఆర్ ను గంజాయి బ్యాచ్‌తో పోల్చడంతో వివాదం రాజుకుంది.కేటీఆర్ చుట్టూ ఉండే వాళ్లు డ్రగ్స్ తీసుకుంటారని, అతని మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం దుమారం రేపింది. కేటీఆర్ స్నేహితుడు కేదార్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకొని చనిపోయాడని, దానికి సంబంధించిన ఫోరెన్సిక్ నివేదికను కూడా తెప్పించినట్లు రేవంత్ చెప్పడంతో తెలంగాణ రాజకీయాల్లో అలజడి రేగింది. అంతేకాదు లోకేష్‌ను ఖఖీ ఎందుకు రహస్యంగా కలిశారో చెప్పాలన్నారు రేవంత్. అర్ధరాత్రి లోకేష్‌తో డిన్నర్ మీటింగ్‌లు ఎందుకు చేశారని సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ వెళ్లడం తప్పా అని ప్రశ్నించారు రేవంత్మరోవైపు రేవంత్ రెడ్డి చిట్ చాట్ మాటలపై బీఆర్ఎస్ మండిపడింది. గంజాయి బ్యాచ్ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ సవాల్ విసిరారు కేటీఆర్. డ్రగ్స్ కేసులు ఉంటే చూపించాలని, లై డిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధమన్నారు కేటీఆర్. గతంలోతాను చేసిన వైట్ చాలెంజ్‌కు..రేవంతే పారిపోయాడని? అసత్య ఆరోపణలతో రేవంత్ ప్రజాసమస్యలను డైవర్ట్ చేస్తున్నారని ఆరోపించారు కేటీఆర్మరోవైపు మాజీ మంత్రి హరీష్ రావు రేవంత్ రెడ్డి చిట్‌చాట్ వ్యాఖ్యలపై తీవ్రంగా ధ్వజమెత్తారు. రేవంత్ బూతులతో ఢిల్లీ కాలుష్యం పెరిగిందని, కేటీఆర్ రాష్ట్ర గౌరవాన్ని అంతర్జాతీయంగా పెంచితే..సీఎం రేవంత్ బ్యాగ్‌లు మోసి తెలంగాణ పరువు తీసారంటూ విమర్శించారు. రేవంత్‌కు కంపల్సివ్ లై సిండ్రోమ్ ఉందని, రహస్య మంతనాలు రేవంత్‌కే సాధ్యమని విమర్శించారు. రేవంత్ బనకచర్లపై అడ్డంగా దొరికిపోయాడని, చర్చ జరిగిందని కేంద్ర మంత్రి నిమ్మల చెబుతుంటే? రేవంత్ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు హరీశ్.రేవంత్ రెడ్డి చిట్‌చాట్ మంటలు తెలుగు రాష్ట్రాల రాజకీయాలను మరింత హీటెక్కించాయి. కేటీఆర్, లోకేష్ రహస్య సమావేశాల ఆరోపణలు బీఆర్ఎస్, టీడీపీ మధ్య సంబంధాలను హైలెట్ చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుండగా? బనకచర్లపై తెలంగాణ సమాజాన్ని రేవంత్ తప్పుదోవ పట్టించేప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ రివర్స్ అటాక్‌కు దిగుతోంది. మొత్తానికి చిట్‌చాట్ రగడ తెలంగాణ రాజకీయాలను షేక్ చేస్తోంది.

## దుర్గమ్మను దర్శించుకున్న కేంద్రమంత్రి, ఎంపి

విజయవాడ విజయవాడ ఇంద్రకీలాద్రిలో కొలువుదీరిన కనకదుర్గమ్మను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ కేశినేని చిన్ని శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ మ ర్యాద ల తో ఈవో రామారావు స్వాగతం పలికారు. అమ్మవారి ద ర్శనం అనంత రం ఆశీర్వచన మండపంలో వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అంద జేశారు. అనంతర ఈవో ప్రజాప్రతినిధులకు అమ్మవారి చిత్రపటాలను బహుకరించారు

## నిడదవోలు ఈఈ సస్పెండ్ మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతిగోదావరి వెస్టన్ డివిజన్ నిడదవోలు ఈఈ పి. సుబ్రహ్మణ్యేశ్వరావు ను సస్పెండ్ చేస్తూ జలవనరుల శాఖ ఆదేశాలిచ్చిందని మంత్రి రామానాయుడు వెల్లడించారు.

మంత్రి మాట్లాడుతూ నిడదవోలు రైల్వే పై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అనుమతి ఇచ్చిన, క్రాస్ బండ్ ను సకాలం లో తొలగించకపోవడం లో అలసత్వం వహించారని అన్నారు. గోదావరి వెస్టన్ కెనాల్ పరిధిలోని బ్యాంక్ కెనాల్, నిడదవోలు, నరసాపురం నియోజకవర్గాల్లో ఏర్పడిన సాగు నీటి కొరత ఏర్పాడింది. స్వయంగా ఆదేశించినా పనులు పూర్తి చేయకపోవడం తో ఈఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసామని అన్నారు..

# 18 కోట్లు కురిపిస్తున్న ఫోక్ సాంగ్స్...

## జానపదాల ఖిల్లా.. జగిత్యాల జిల్లా..

హైదరాబాద్, జూలై 19,

యూట్యూబ్ రాకతో ప్రపంచమంతా తెలంగాణ జానపదం వినిపిస్తోంది. తెలంగాణ ఫోక్ సాంగ్స్ నేడు కోట్లాది మందిని ఆకట్టుకుంటున్నాయి. కళాకారులకు ఆదాయ వనరుగా, తెలంగాణ సంస్కృతికి చిహ్నాలుగా నిలుస్తున్నాయి. ఇది కళాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో అవకాశాలు వచ్చేలా చేస్తోంది. దాదాపు రూ.2, 3 లక్షలతో చిత్రీకరించిన పాటలు.. కోట్ల రూపాయలు కురిపిస్తున్నాయి. ఇటీవల రాను బొంబాయికి రాను.. పాట యూట్యూబ్‌లో రికార్డు సృష్టించింది. 400 మిలియన్ వ్యూస్ సొంతం చేసుకుని రూ.కోటి వరకు ఆదాయం తెచ్చిపెట్టినట్లు తెలుస్తోంది. పంట పొలాల్లో పని చేసుకుంటూ మాట్లాడే మాటలు.. ఉఛ్వాస నిశ్వాసలతో రాగాలుగా పరిమళించిన వేళ.. పక్షుల కిలకిల రావాలు, సెలయేళ్ల చప్పుళు దరువులుగా మారిన సమయాన.. పల్లె పల్లవి కట్టి పాట పాడితే.. అవే జానపదాలు. చాలా భాషల్లో మొదటి సాహిత్యం జానపదాలే. అయితే, తెలంగాణకు మాత్రం అవి గుండెచప్పుడు అయ్యాయంటే.. అతిశయోక్తి కాదు. అన్యాయాన్ని ప్రశ్నించాలన్నా, మరదలితో చిలిపిగా మాట్లాడాలన్నా, ఓ పని చేసేముందు ఉత్సాహం ఉరకలెత్తాలన్నా పాట ఉండాల్సిందే. పెళ్లికీ, పేరంటానికీ తెలంగాణ పల్లెల్లో జానపదం మారుమోగాల్సిందే."బండెనక బండి గట్టి..", "రాజిగ ఓరి రాజిగా..", "పొడుస్తున్న పొద్దు మీద.." అంటూ పోరాటాలకు పాటల తూటాలు అందించడమే కాకుండా.. "ఒడ్డొడ్డు గడ్డిగోసి ఒడ్డు కింద పెట్టి.. ఒడ్డు నీడల తిరిగే వసుదేవుడేడే.. యాల రాడే నీలవరుడు.." అంటూ ప్రియుడి కోసం వెతుకుతున్న ప్రియురాలి సౌకుమార్యాన్ని ప్రదర్శించింది తెలంగాణ జానపదం. "రావణుడు మాయ రావణుడు.. కానీ దేశంబు పోయినాడు.. కానీ దేశంబు పోయి.. ముత్తెమంత (ముత్యం) సీతాను దెచ్చినాడు.." అంటూ పురాణాల జ్ఞానం తెలుపుతూనే..", "పాలోళ్లు పగోళ్లు.. నా కొడక రత్నం రతనయ్య.. పగబట్టి చంపిరిరా.." అంటూ దాయాదుల క్రూరత్వాన్ని తల్లి తన కొడుకు కళ్లకు కట్టిన తీరును వివరించింది. "పాకాల చెరువులోనా నాథుడా, గోపాల పువ్వున్నది.. ఆ పువ్వే తేవాలయ్యో నాథుడా.. మన నోమే నోమాలయ్యో నాథుడా.." అంటూ భర్తను చంపేందుకు భార్య ఎలా వ్యూహం పన్నిందో.. సమాజంలో ఇలాంటి మసకబారిన మెదళ్లు ఎలా ఆలోచిస్తాయో చూపించింది. ఇలా తెలంగాణ పల్లె పాటల గురించి చెప్పుకుంటూ పోతే రోజులు తరగవు. టేప్ రికార్డర్లు వచ్చిన తర్వాతి సమయంలో ఈ జానపదాలు తెలంగాణ ప్రాంతమంతా వ్యాపించాయి. తెలంగాణ వచ్చిన తర్వాత ఈ పల్లె పాటలకు పునర్వైభవం వచ్చింది. బతుకమ్మ పాటలు, బావమరదళ్ల చిలిపి ప్రేమ పాటలు.. చాలా ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఇక యూట్యూబ్ రాకతో ప్రపంచమంతటా తెలంగాణ జానపదం వినిపిస్తోంది.ఇప్పుడు తెలంగాణ ఫోక్ సాంగ్స్ సరికొత్త ట్రెండ్ సెట్ చేస్తున్నాయి. దేశంలోని ఇతర ప్రాంతాల్లో ప్రముఖ కార్యక్రమాల్లో (ఒడిశాలో ఓ కార్యక్రమంలో) దుమ్మురేపుతున్నాయి. ఇటీవల తెలంగాణలో జరిగిన మిస్ వరల్డ్ అందాల పోటీలు సహా క్రికెట్ మ్యాచ్‌ల్లోనూ తెలంగాణ జానపదాలు హైలైట్‌గా నిలిచాయి. యూట్యూబ్, సోషల్ మీడియాలోనూ ట్రెండింగ్‌గా మారుతున్నాయి. ఇలాంటి ప్రైవేట్ ఆల్బమ్స్‌కు మానిటైజేషన్‌తో కోట్ల రూపాయల్లో డబ్బులు వస్తుండటం గమనార్హం. అందుకు నిదర్శనమే ఇటీవల వచ్చిన "రాను బొంబాయికి రానూ.." పాట"రాను బొంబాయికి రానూ.." పాట యూట్యూబ్‌లో రికార్డులు సృష్టిస్తోంది. జనవరి 23న యూట్యూబ్‌లో విడుదలైన ఈ పాట.. 414 మిలియన్స్ వ్యూస్ సొంతం చేసుకుంది. అలా కేవలం రూ.3 లక్షల బడ్జెట్‌తో నిర్మించిన ఈ పాటకు యూట్యూబ్ ద్వారా దాదాపు రూ.1 కోటికి పైగా ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది. ఇక వ్యూస్‌ని బట్టి మరింత ఆదాయం పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. రాము రాథోడ్ ఈ పాటను అద్భుతంగా రాశారు. కళ్యాణ్ కీస్ మ్యూజిక్ ఇచ్చారు. సింగర్స్ ప్రభ, రాము కలిసి చాలా గ్రేస్‌తో పాట పాడారు.మొదట ఈ పాటను రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో షూట్ చేశారు. ఆ తర్వాత, క్లైమాక్స్‌కు మెరుగులు దిద్దాలని జగిత్యాలలో పలు ప్రాంతాల్లో తిరిగి చిత్రీకరించినట్లు సమాచారం. ఈ పాటకు డ్యాన్స్ మాస్టర్స్ మంచి మాస్ స్టెప్పులు కంపోస్ చేశారు.వెట్టిచాకిరికి వ్యతిరేకంగా1978లో జైత్రయాత్ర సాగించిన జగిత్యాల.. చారిత్రక ఉద్యమాలకే కాదు.. జానపదాలకూ కేంద్ర బిందువుగా నిలుస్తోంది. ముఖ్యంగా ఇటీవల కాలంలో వస్తున్న చాలా జానపదాలు, కళాకారులు, రచయితలు జగిత్యాల నుంచే ఎక్కువగా ఉంటున్నారు. సుందరమైన ప్రాంతాలతో షూటింగ్‌లకు నెలవుగా మారిందీ జిల్లా. రోజుకు దాదాపు 3, 4 పాటలు ఈ జిల్లాలో ఎక్కడో ఒకచోట చిత్రీకరణ జరుపుకుంటున్నాయి. ఇక్కడ ఇది సర్వసాధారణం అయిపోయింది. "రాను బొంబాయికి రానూ.." పాట కూడా ఈ జిల్లాలోని చిత్రీకరణ జరుపుకుంది.జగిత్యాల పట్టణంలో అంగడి బజార్, గడియారం ప్రాంతం, జగిత్యాల ఖిల్లా.. తదితర ప్రాంతాల్లో షూటింగ్‌లు జరుగుతున్నాయి. ఇక జగిత్యాల సమీపంలో ఉన్న రాంపూర్, లంబాడిపల్లి, కొడిమ్యాల, పొలాస, లక్ష్మీపూర్, ధర్మపురి నరసింహ స్వామి ఆలయం, లింగంపేట చెరువు, జగిత్యాల రైల్వేస్టేషన్, కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం సమీప ప్రాంతాలు, గొర్రెగుండంలోని ప్రముఖ గుళ్లు, గడీలు, గోదావరి నది తీరం, చెరువులు షూటింగ్‌లకు వేదికగా మారాయి.ఈ ఫోక్ సాంగ్స్, యూట్యూబ్ వీడియోల వల్ల స్థానిక కళాకారులకు ఉపాధి దొరికితే, కొంత మందికి సినిమాల్లోనూ అవకాశాలు లభించాయి. బిగ్‌బాస్ గంగవ్వ, కనకవ్వ లాంటి వాళ్ల ఇలా అవకాశాలు దక్కించుకున్నవాళ్లే.జగిత్యాలకు చెందిన హరీశ్ పటేల్ డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీగా.. రాను బొంబాయికి రాను.., శెనగ చేన్ల నిలబడి.., ఓ పిలగ వెంకటి.., ఉడుకుడుకు రొట్టెలు.., వంటి సూపర్ హిట్ పాటలకు పని చేశారు. ఇదే ప్రాంతానికి చెందిన రాజ్ నరేంద్ర పలు పాటలను డైరెక్ట్ చేశారు. రాను బొంబైకి రాను.., కమలాపూరం రోడ్డు.., ఓ పిలగ వెంకటి.., కాపోల్లింటికాడ.. అనే పాటుల ఇటీవల చాలా ట్రెండింగ్ అయ్యాయి.ఇక జగిత్యాలకు చెందిన మామిడి మౌనిక.. సింగర్, రచయితగా .. దారి పొంటత్తుండు.., బావా జల్దిరావా వంటి పాటలు చేశారు. దారి పొంటత్తుండు.. సాంగ్‌తో నల్గొండకు చెందిన గుత్తా నాగదుర్గ ఫుల్ ఫేమస్ అయిపోయింది. అంతకుముందు కొన్ని పాటల్లో కనిపించినా.. ఈ పాట ఆమెకు చాలా పేరు తీసుకువచ్చింది.ఇక ఫోక్ సాంగ్స్ రచయితలుగా మహిపాల్, మల్లిక్ తేజ, అల్లె మధు, లక్ష్మీ కన్న బొమ్మెల్లన, లల్లాయిరే మహేష్.. వంటి వారు మంచి పేరు సంపాదించుకున్నారు. ఇక సిరిసిల్ల, కరీంనగర్ వంటి పట్టణాల్లో 4, 5 రికార్డింగ్ స్టూడియోలు ఉన్నాయి. వీరు.. ఈ పాటలే కాకుండా పొలిటికల్ సాంగ్స్ కూడా ప్రొడ్యూస్ చేస్తున్నారు. అయితే, సాధారణంగా ఒక్కో పాటకు రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. పాట హిట్ అయితే వ్యూస్‌ను బట్టి రూ.30 లక్షల నుంచి రూ. 50 లక్షల ఆదాయం వస్తోందిఇక్కడే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా.. ముఖ్యంగా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా ఇలాంటి పరిస్థితే ఉంది. అక్కడ కూడా నిత్యం ఫోక్ సాంగ్స్ చిత్రీకరణలు జరుపుకుంటాయి. హైదరాబాద్ సిటీలోనే దాదాపు 15 నుంచి 20 స్టూడియోలు ఉన్నాయి. ఈ జానపదాల వల్ల అనేక మందికి ఉపాధి వస్తోంది. ఒక్క పాటతో ఓవర్ నైట్‌లో సెలబ్రిటీలుగా మారినవారు ఎందరో ఉన్నారు. ప్రైవేట్ ఆల్బమ్స్, స్టేజ్ షోలు, వెబ్‌స్ట్రీమ్స్ ద్వారా కళాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రదర్శించే అవకాశాలు పెరుగుతున్నాయి.తెలంగాణ జానపదాలకు మోడర్న్ టచ్ ఇస్తున్నారు. సహజంగానే తెలంగాణ ఫోక్‌లో ఉండే మాస్ బీట్‌ను ఉపయోగించుకుని మాస్ నంబర్లను క్రియేట్ చేస్తున్నారు. హైబ్రిడ్ ఫ్యూజన్‌తో ఫోక్, ఎలక్ట్రో బ్యాండ్‌లూ పుట్టుకొస్తున్నాయి. సినిమాల స్థాయిలో వీడియో సాంగ్స్‌ను క్రియేట్ చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో సినిమాల్లోనూ తెలంగాణ పాటలు మారుమోగుతున్న విషయం అందరికీ తెలిసిందే.తెలంగాణ జానపదాలు కేవలం చరిత్ర పుటల్లో మరుగున పడిన మాటలు కావు. పల్లె జీవితపు జీవనాడుల నుంతి ఉద్భవించి.. డిజిటల్ యుగంలోకి అడుగుపెట్టి ట్రెండ్‌కు తగ్గట్టు మారుతూ కోట్లాది మందిని ఆకట్టుకుంటున్నాయి. కళాకారులకు ఆదాయ వనరుగా.. తెలంగాణ సంస్కృతికి చిహ్నాలుగా ఉంటున్నాయి. భావితరాలకు వారసత్వంగా నిలుస్తున్నాయి. తెలంగాణ ప్రాంతంలో వికసిస్తున్న పల్లె పాటల కుసుమాలు.. తెలుగు జాతి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని కోరుకుందాం.

## తెలంగాణలోని ప్రతీ రంగాన్ని, ప్రతీ ఒక్కరిని కాంగ్రెస్ దారుణంగా మోసం చేసింది: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూలై 19:ఓటు వేసిన పాపానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తమను కాటికి పంపుతుందన్న నిజం తెలంగాణ ప్రజలకు అర్థమైందని కేటీఆర్ అన్నారు.ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే 100 సీట్లతో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని,తెలంగాణలోని ప్రతీ రంగాన్ని, ప్రతీ ఒక్కరిని కాంగ్రెస్ దారుణంగా మోసం చేసిందని దుయ్యబట్టారు.అందుకే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడానికి రెడీగా ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దాకా తమపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎంత అడ్డగోలుగా మాట్లాడినా, ఎన్ని డైవర్షన్ పాలిటిక్స్ అమలు చేసినా వదిలిపెట్టేది లేదని తెలిపారు. ప్రజలను పీక్కు తింటున్న రేవంత్ రెడ్డి భరతం పడతామని, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి పటిష్ట పునాదులు ఏర్పాటు చేయాలని లక్ష్యంతో కేసీఆర్ పది సంవత్సరాలు పనిచేశారన్నారు. వ్యవసాయం, సాగునీరు, పట్టణ అభివృద్ధి, పల్లె ప్రగతి, విద్యా, వైద్యం, గిరిజన, దళిత సంక్షేమం, మైనార్టీ, మహిళలతోపాటు బలహీన రంగాలకు సంక్షేమం కోసం పనిచేసి ప్రతి రంగంలో భారతదేశానికి తెలంగాణను ఆదర్శంగా నిలిపామని అన్నారు. ఇవాళ తెలంగాణ పాటిస్తే రేపు దేశం అనుసరిస్తుంది అన్నట్టు పని చేశామని, 2014లో కేవలం 63 సీట్లు సాధించిన బీఆర్ఎస్ పార్టీ 2018 నాటికి 88 సీట్లను గెలుచుకుందని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలను నమ్మి 2023లో మాత్రం ప్రజలు వారికి అధికారాన్ని కట్టబెట్టారని,బోగస్ మాటలతో రైతులను, ఆగం పట్టించిండ్రు. రాహుల్, ప్రియాంక గాంధీలను పిలిపించి యూత్ డిక్లరేషన్ పేరిట నిరుద్యోగులను బురిడీ కొట్టించారని అన్నారు. ఫ్రీ బస్సు, నెలకు రూ. 2500, తులం బంగారం పేరుతో ఆడబిడ్డలను దగా చేశారు. పెద్ద మనుషుల్లో ఇద్దరికీ నెలకు రూ. 4,000 పెన్షన్ ఇస్తామని వాళ్లను కూడా ఘోరంగా మోసం చేశారు. 42 శాతం రిజర్వేషన్ల పేరుతో, బీసీ సబ్ ప్లాన్, లక్ష కోట్ల బడ్జెట్ అని చెప్పి బీసీలను మోసం చేశారు. ఖమ్మంలో ఉన్న ప్రత్యేక రాజకీయ సమీకరణాల కారణంగా 2023లో పార్టీకి నష్టం జరిగిందని తెలిపారు. ఓటు వేసిన పాపానికి కాంగ్రెస్ కాటేసి కాటికి పంపుతుందన్న నిజం తెలంగాణ ప్రజలకు అర్థమైందని, ఎప్పుడు ఎన్నికలు జరిగితే 100 సీట్లతో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారన్న నిజం కాంగ్రెస్, బీజేపీలకు తెలుసునని అన్నారు. ఇంత నీచమైన రాజకీయాలు ఉంటాయని భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కూడా ఊహించలేదని, అందుకే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఆ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసే రీకాల్ వ్యవస్థను రాజ్యాంగంలో పెట్టలేదని తెలిపారు. అందుకే తెలంగాణ ప్రజలు మరో మూడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓపిగ్గా భరించాల్సి వస్తుందని, ఒక్క తప్పు ఓటు వేసినందుకు ఐదేళ్లు శిక్ష అనుభవించాల్సి వస్తుందని తెలంగాణ ప్రజలకు అర్థమైందని అన్నారు. ప్రతినాయకుడు ఉంటేనే నాయకుడి విలువ తెలుస్తుంది. గుర్రం విలువ తెలవాలంటే గాడిదను చూడాలని,కాంగ్రెస్ అనే గాడిద తెలంగాణలో సృష్టిస్తున్న అరాచకాలను చూసి రైతులు గుండెలు బాదుకుంటున్నారని కేటీఆర్ అన్నారు.

## భారత శక్తి వార్తకు స్పందన




ములుగు జిల్లా ప్రతినిధి, జూలై 19 (భారత శక్తి) : ఏపుగా ఎదిగిన పిచ్చి మొక్కలు పారిశుద్ధ పనుల జాడేది అనే శీర్షిక శుక్రవారం "భారత శక్తి దినపత్రిక"లో వచ్చిన కథనానికి శనివారం ములుగు మున్సిపాలిటీ సిబ్బంది స్పందించి ముందుకు వచ్చి జిల్లా కేంద్రంలోని పలు కాలనీలో తో పాటు 163వ జాతీయ రహదారికి అనుకుని ఉన్న ఆదర్శనగర్ కాలనీలోని రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తా చాటాలి

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 19:

సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యచరణ కార్యక్రమంలో హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే మరియు బీజేపీ రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి ఎమ్మెల్సీ అంజిరెడ్డి చిన్నమైల్ మరియు జాతీయ కిసాన్ మోర్చ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తా చాటాలని, కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజలలో ఎండగట్టాలని పిలుపునిచ్చారు.రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని కార్యకర్తలు అకుంఠిత దీక్షతో పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకోవాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా , మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ లో సాధారణ ప్రసవాలు పెరగాలి.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా బ్యూరో(భారతశక్తి) జూలై 19: ప్రభుత్వ హాస్పిటల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. హుజూర్ నగర్ ఏరియా హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ లో సాధరణ డెలివరీల సంఖ్య పెంచాలని, హాస్పిటల్ కి వచ్చే రోగులకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని, శానిటేషన్ సక్రమంగా ఉండాలని, వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, రోగులకు కావలసిన మందులు సిద్ధం చేసుకోవాలని, నార్మల్ డెలివరీల సంఖ్యను పెంచాలని, డైట్ సరిగా అందించాలని కలెక్టర్ అన్నారు. హుజుర్నగర్ ఎన్ ఎస్ పి క్యాంపు నుండి వచ్చిన 45 సంవత్సరాల ఆతుకూరి సతీష్ ను లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నందు వలన కలెక్టర్ అతనిని పరామర్శించి,డాక్టర్స్ ఎలా చూస్తున్నారని,ఆహారం సరిగ్గా ఇస్తున్నారా లేదా,మంచిగా ఉంటుందా అని అడిగి తెలుసుకున్నారు. ఆర్ఎంఓ సిబ్బంది కొరత ఉన్నదని కలెక్టర్ కి సూచించగా,సిబ్బంది కొరత మా దృష్టిలో ఉన్నదని దాని గురించి కమీషనర్ తో మాట్లాడతానని చెప్పారు.

మోడల్ హౌజింగ్ కాలనీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి.హుజూర్ నగర్ రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న హౌజింగ్



కాలనీని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కాలనీ లో పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేసి త్వరలో లబ్ధిదారులకి అందజేయాలని సూచించారు.రోడ్లు,ఎలక్ట్రిసిటి, నీటి వసతి త్వరగా ఏర్పాటు చేయాలని అలాగే వర్షాకాలం కాబట్టి రోడ్లకి ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి,ఆర్ ఏం ఓ డాక్టర్ రవికుమార్, గైనకాలజిస్ట్ డా,, సింధు, జనరల్ సర్జన్లు వెంకటాద్రి,సునీల్ కుమార్, డ్యూటీ డాక్టర్ సంతోష్,హౌ జింగ్ డి ఈ సిధ్ధార్థ, డిప్యూటీ ఈఈ జంగయ్య, ఏ ఈ సాయిరాం, వర్క్ ఇన్స్ పెక్టర్ అబ్దుల్లా,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వ చేయూత: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## సంక్షేమ కార్యక్రమాలు ఆపే ప్రసక్తే లేదు





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూలై 18:రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకునేలా ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, శుక్రవారం స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో చేపడుతున్న అన్ని పథకాలు మహిళల పేరునే అని, ఏ పథకమైన మహాలక్ష్ముల చేతుల్లోనే అని అన్నారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, మొదటి సంవత్సరం 21 వేల కోట్లు అందించామని, రెండో సంవత్సరం ఇప్పటికే 6 వేల కోట్లు మహిళలకు అందించినట్లు తెలిపారు. మహిళల రుణాల రికవరీ 99 శాతం, కొన్నిచోట్ల 100 శాతం ఉందన్నారు. జిల్లాలో 2 లక్షల మంది మహిళలు ఉంటే, స్వయం సహాయక సంఘాల్లో 40 వేల మంది మాత్రమే సభ్యులున్నారని, సంఘాల్లో నమోదు కాని వారందరూ వెంటనే నమోదు అవ్వాలని అన్నారు. రాష్ట్రంలో 22 వేల 5 వందల కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని, అర్హులకు ముందుగా మొదటి విడతలో అందజేస్తామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మొదటి విడతలో వచ్చినట్లు, గుడిసెల్లో ఉంటున్న వారికి ప్రాధాన్యత ఇచ్చి అందజేస్తామన్నారు.కొత్త రేషన్ కార్డుల జారీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, లోన్లు, ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని ఆపే ప్రసక్తే లేదని, ఈ కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ అని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. నగర పరిధిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలం తో వెలుగుమట్ల అర్బన్ పార్క్ జిల్లాకు ఒక మంచి ఆస్తి అని అన్నారు. భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చేసి, ప్రజలు ఒక గంట పార్క్ కు వచ్చి, వాకింగ్ చేస్తే, అన్ని బాధలు మర్చిపోయి, ఆహ్లాదంగా గడిపేలా చర్యలు చేపడతామన్నారు. ఫెన్సింగ్ చేసి, జంతువుల తెచ్చి, పిల్లల ఆట వస్తువుల ఏర్పాటు, ఒకదాని వెంట ఒకటి అన్ని సౌకర్యాలు కల్పించి భవిష్యత్తులో బ్రహ్మ%శీ%డమైన పార్క్ గా, హైదరాబాద్ లోని నెహ్రూ జులాజికల్ పార్క్ కు ప్రజలు వచ్చినట్లు, అర్బన్ పార్క్ ను తీర్చిదిద్దుతామన్నారు.ఖిల్లా రోప్ వే పనులు చేపట్టి, టూరిజం, మునిసిపల్ శాఖల సహకారంతో అభివృద్ధి చేస్తామని, ఖమ్మం ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించేలా పరిస్థితులు సృష్టిస్తామని అన్నారు. ఖమ్మం పచ్చగా, పరిశుభ్రంగా, ఆనందంగా ఉండేలా అన్ని చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా స్వయం సహాయక సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కొట్టించి, వారికి 5.6 కోట్ల రూపాయలు, వడ్డీ లేని రుణాలు అందించి, అంచెలంచెలుగా మహిళల ఆర్థిక అభివృద్ధి కి చర్యలు చేపట్టిందన్నారు.జిల్లాలో 9 వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉండి, రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉన్నామని, ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 2700 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ప్రమాద భీమా, లోన్ భీమా, జిల్లాలో 20 వేల కొత్త రేషన్ కార్డులు, 60 వేల కొత్త సభ్యుల చేర్పు, ఒక్కో సభ్యునికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.

ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 3వేల నూతన రేషన్ కార్డుల జారీ జరిగిందని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో రఘునాథపాలెం మండలానికి సంబంధించి 934 సంఘాలలోని 9340 మంది సభ్యులకు 1.18 కోట్లు, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 2958 సంఘాలలోని 29580 మంది సభ్యులకు 2.81 కోట్లు, ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 3.99 కోట్ల వడ్డీ లేని రుణాలు, మరణించిన 15 మంది సభ్యులకు రూ. 11.76 లక్షలు లోన్ భీమా మంజూరు చేసి, సంబంధిత సంఘాలకు చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఎం సివిల్ సప్లయిస్ శ్రీలత, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ, కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీలో పనిచేస్తున్న నలుగురు అన్యమత ఉద్యోగులు సస్పెండ్




తిరుపతి జిల్లా ప్రతి నిధి, జూలై 19(భారత శక్తి ): టీటీడీలో పనిచేస్తున్న బి.ఎలిజర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ( క్వాలిటీ కంట్రోల్), ఎస్. రోసి, స్టాఫ్ నర్స్, బర్డ్ ఆసుపత్రి, ఎం.ప్రేమావతి, గ్రేడ్ -1 ఫార్మసిస్ట్ , బర్డ్ ఆసుపత్రి, డా.జి.అసుంత. ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీ లలో విధులు నిర్వహిస్తున్న ఈ నలుగురు ఉద్యోగులను టిటిడి సస్పెండ్ చేసింది. సదరు నలుగురు ఉద్యోగులు క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తున్నారని అందుకు సంబంధించిన ఆధారాలు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వారిని సస్పెండ్ చేయడం జరిగింది.సదరు ఆరోపణల నేపథ్యంలో టీటీడీ ఉద్యోగులు పనిచేస్తూ సంస్థ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని భావించడమేకాక, హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తూ భాధ్యతా రహితంగా వ్యవహరించడం జరిగింది .ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో సదరు నలుగురు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేయడం జరిగిందని టీటీడీ ప్రకటన విడుదల చేసింది.

## కలెక్టరేట్ "O" బ్లాకులో స్వచ్ఛదివస్ కార్యక్రమం..!

కడప, జూలై 19 (భారత శక్తి): స్వచ్ఛఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్



ప్రాంగణంలో అన్ని శాఖల అధికారులు వారివారి బ్లాకుల వద్ద "ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం" అనే థీమ్ తో క్లినింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రారంభించారు. శనివారం ఉదయం "%ూ%" బ్లాకు చుట్టూ పరిసరాలన్నింటిని ఆయా శాఖల అధికారులు ఆయా వారివారి కార్యాలయాల పరిసరాలలో స్వచ్ఛందంగా పార, పలుగు పట్టి పిచ్చిమొక్కలను తొలగించారు. అనంతరం అన్ని శాఖల వారు స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. దీంతో బ్లాకు చుట్టూ పరిసరాలన్నింటిని పరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఎడి పద్మజ, పిఆర్వోలు, ఇంజనీరింగ్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాంపల్లి భాగ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో గోరింటాకు మహోత్సవం,బహుమతుల పంపిణీ

భారత శక్తి ప్రతినిధి, జులై 19:

ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో గోరింటాకు మహోత్సవాన్ని శనివారం నాంపల్లిస్థానిక ఆర్యవైశ్య జిల్లా సంఘం భవనంలో మహిళలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వాసవి మాత అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం హాజరైన వందలాదిమంది మహిళలలకు తంబోలా గేమ్స్ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.



అనంతరము సామూహికంగా చెట్ల నుండి గోరింటాకును తీసుకువచ్చి, గౌరీ దేవి ముందు ఉంచి శాస్త్రక్తంగాప్రత్యేక పూజలు నిర్వహించారు.గౌరీ పూజ అనంతరం సంప్రదాయబద్ధంగా గోరింటాకు నూరి, చేతులపై రకరకాల డిజైన్లలో పెట్టు కున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూఏ శుభకార్యం జరిగినా గోరింటాకు ను పెట్టుకోకుండా మహిళలు శుభకార్యాలు మొదలు పెట్టరని అన్నారు.గోరింటాకు వల్ల ఎన్నో ఆరోగ్యపరమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయని, గోరింటాకు చేతులకు పెట్టుకోవడం వల్ల శరీరంలో వేడి తగ్గుతుందని చెప్పారు. అందరం కలిసికట్టుగా ఉండి గోరింటాకు పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఉల్లాసంగా ఉత్సాహంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే మహిళలకు మానసికంగా ఎంతో ఊరట కలుగుతుందని చెప్పారు. ఆషాడ మాసంలో మహిళలందరూ గోరింటాకు పెట్టుకోవడం తరతరాలుగా ఆనవాయితీగా వస్తుందని, అదే ఆనవాయితీ ఇప్పటికీ కొనసాగడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పట్టణ జిల్లా ఆర్యవైశ్య సంఘం, మహిళలు కాసం శోభారాణి,బండారు జ్యోతి, వనమా పద్మ, కొమిరిశెట్టి రమాదేవి,గుబ్బ లీలారని,పెట్నకోట హరిత ,వనమా శోభారాణి,లక్ష్మి శెట్టి పారిజాత,లకుమారపు సునీత ,సోమ హైమావతి, మురారి శెట్టి నందిని,సోమా దీప్తి,మిట్టపల్లి కలమ్మ, మురారి శెట్టి రత్నమాల, తల్లం కల్పన, మిర్యాల సౌభాగ్య, మురారి శెట్టి సునీత, తుంకునూరి సునీత, బండారు వాణి పాలారపు హేమలత, మిట్టపల్లి పవన్ ,వేలుపెల్లి పద్మ ,తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లామిక్ ఉచ్చులో హిందూ కులవృత్తులు

హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, జూలై 19:హిందువులకు సంబంధించిన, ప్రత్యేకించి హిందూ సంప్రదాయ ఆచార వ్యవహారాలతో ముడిపడిన దాదాపు ప్రతి కులవృత్తిలోనూ ఇస్లామిక్ ఛాందసులు చొరబడుతున్నారు. ముఖ్యంగా హిందువుల పవిత్ర పండుగల సమయంలోను, తీర్థయాత్రలు చేసేటప్పుడు వీటిపై ఏమాత్రం అవగాహన లేని ముస్లింలు పూజా వస్తువులు, ఆహార పదార్థాలను అమ్మడం చూస్తూనే ఉన్నాం. దారుణమైన విషయమేంటంటే, హిందువులకు వీరు అమ్మే వస్తువులు, పదార్థాలను అపరిశుభ్ర వాతావరణంలో అపవిత్రం చేస్తున్నారు.తాజా పరిస్థితిని గమనిస్తే... క్షవరం (%ఘుఅతీ ఎబ్- ‘అఅస్త్ర%) చేయడం వంటి హిందువుల కులవృత్తుల్లోకి కూడా పలువురు ముస్లింలు చొరబడ్డారు. కొన్ని రోజుల క్రితం రిలయన్స్ వారు సెలూన్స్ తెరిస్తే.. కొందరు సోకాల్డ్ మేధావులు నానా రభస చేశారు. రిలయెన్స్ వారు ఒక కులం కడుపు కొడుతున్నారని గగ్గోలు చేశారు. కానీ.. ఇప్పుడు ఇదే పనిని ఇస్లామిక్ ఛాందసులు చేస్తే మాత్రం కిమ్మనడం లేదు. కోర్టు మెట్లెక్కి మరీ ఆ కులస్తుల బ్రతుకుదెరువుకు అడ్డం పడుతున్నారు.ఇటీవల వికారాబాద్ పట్టణంలో ఫిరోజ్ ఖాన్ అనే ముస్లిం వ్యక్తి సెలూన్ షాప్ తెరిచాడు. దాంతో ఆగ్రహించిన రమేష్ అనే క్షురకుడు (హిందూ మతంలో మంగలి కులం / నాయీ బ్రాహ్మణులు) సదరు సెలూన్ వద్దకు తన తోటి కులస్తులతో కలిసి వెళ్ళి అడ్డుకునే ప్రయత్నం చేశాడు. ఎందుకంటే హిందువుల్లోని కులవృత్తులలో ఒకరకమైన పకడ్బందీ కట్టుబాటు వ్యవస్థ ఉంటుంది. ఆయా వృత్తులు చేసే వ్యక్తులు లేదా కుటుంబాలు గ్రామంలోని ఇతర కులస్తుల కుటుంబాలకు వారి ఆచార వ్యవహారాలను అనుసరించి అందుకు తగిన సేవలు చేస్తారు. ఇందులో సమాజ ఆర్థిక సమానత్వ సూత్రం దాగి ఉంది. ఉదాహరణకు మంగలి కులం విషయానికే వస్తే, పురుడు పోయడం, పుట్టు వెంట్రుకలు తీయడం, శ్మశాన వాటికకి వెళ్లి హిందువులకు క్షురకర్మ చేయడం, మైల ప్రోలు వ్రాయడం, ఎవరి ఇంట్లోనైనా పుష్పవతి అయితే గోర్లు తీయడం, శుభకార్యాల్లో సన్నాయి వాయించడం వంటివి హిందూ ఆచారాలకు అనుగుణంగా చేస్తారు. ఇవి ముస్లింలకు తెలియవు, చెయ్యలేరు. అయినప్పటికీ క్షురకవృత్తిలోకి రావడంపై నాయీ బ్రాహ్మణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితుల్లో ఒక ముస్లిం వ్యక్తి పెట్టుకున్న క్షౌరశాల (సెలూన్)పై రమేష్ అభ్యంతరాన్ని సహించని కొందరు కోర్టుల్లో కేసులు వేశారు. ఒక వర్గానికి అన్యాయం జరుగుతుందని అరిచి గోలచేసి ముస్లిం వ్యక్తి క్షౌరశాలకు పోలీసులు బేషరతు భద్రత కల్పించే విధంగాను, అది నడిచేలా ప్రభుత్వం భరోసా కల్పించాలనే రీతిలో పరిస్థితిని తీసుకొచ్చాయి.ఇక ఇప్పటికే అనేక వ్యాపారాలలో వేళ్ళూనుకుపోతున్న ఇస్లామిక్ దండయాత్ర హిందూ కులాల వ్యవస్థలో జొరబడి జీవన విధానాన్ని కూడా విచ్ఛిన్నం చేయడానికే సంకల్పించినట్లుగా కనపడుతోందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. బ్రతకడానికి ఎన్నో రకాల మార్గాలుండగా మరో వర్గంలోని కులవ్యవస్థను, దాని నుంచి విడదీయరాని బంధాలను తెంచడానికే ఒకపక్క సదరు కులస్తులు వ్యతిరేకిస్తున్నా కూడా వెనక్కి తగ్గకుండా చట్టాలలోని లోపాలను, రాజ్యాంగం ఇచ్చిన అతి స్వేచ్ఛను ఇష్టానుసారంగా ఇలా వాడుకుంటూ హిందూ సమాజానికి నష్టం చేస్తున్నారు. ఇది ఒక రకంగా చూస్తే ఒక వర్గంపై మరో వర్గం చేసే సామాజిక దాడిగా భావించాల్సి ఉంటుంది. ఇందులో ఎంత మాత్రం బ్రతుకు తెరువు అనే మాట లేశమాత్రమైనా మనకు కనిపించదు.

కోర్టు తీర్పుతో నాయీ బ్రాహ్మణుల కీలక నిర్ణయం..

ఎవ్వరైనా ఏ కులవృత్తినైనా చేపట్టవచ్చుంటూ హైకోర్టు వ్యాఖ్యానించిన నేపథ్యంలో నాయీ బ్రాహ్మణులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తమ వృత్తులను ఇతర కులస్తులే కాకుండా ఏకంగా ఇతర మతస్తులు సైతం చేపట్టారని, తమ పరిస్థితి ఏం కావాలని, ధర్మం ఏం కావాలని ప్రశ్నిస్తున్నారు. సాటి హిందూ సమాజం నుంచి సైతం మద్దతు రాని పరిస్థితి ఉందంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ వికారాబాద్ జిల్లాలో నాయీ బ్రాహ్మణులు అత్యంత సంచలన నిర్ణయం తీసుకున్నారు.జిల్లాలో వారం రోజుల పాటు గ్రామాల్లో జరిగే తమ పరిధిలోకి వచ్చే ఏ కార్యక్రమానికి కూడా తాము హాజరవ్వబోమని, తమ సేవలను అందించేది లేదని వికారాబాద్ జిల్లా నాయీ బ్రాహ్మణులు తేల్చి చెప్పారు. ఏ కులవృత్తినైనా ఎవరైనా చేసుకోవచ్చునని, తాము హైకోర్టు తీర్పుని గౌరవిస్తామని ప్రకటించారు. అయితే.. వారం పాటు మాత్రం తమ విధులను బహిష్కరిస్తామని సంచలన ప్రకటన చేశారు. ఈ మేరకు తెలంగాణ నాయీ బ్రాహ్మణ జేఏసీ ప్రకటించింది.తాము ఎవరి ఇంటికీ వెళ్లి పురుడు పోయమని, ఎవరి ఇంటికి వెళ్లి పుట్టు వెంట్రుకలు తీయమని, జిల్లాలో ఏ శ్మశాన వాటికకి వెళ్లి క్షురకర్మ (శిరోముండనం / గుండు) చేయబోమని, మైల ప్రోలు వ్రాయమని ప్రకటించారు. అలాగే ఎవరి ఇంట్లోనూ పుష్పవతి అయినా గోర్లు తీయమని కూడా ప్రకటించారు. వీటితో పాటు సన్నాయి కూడా వాయించబోమని తేల్చి చెప్పారు. “ఏ పనైనా ఎవ్వరైనా చేయవచ్చని అంటున్నారు కదా.. వీటిని ఇతర మతాల వారితోనూ చేయించుకోండి” అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. తమపై ఒత్తిడి తెచ్చి మాత్రం చేయించవద్దని తేల్చి చెప్పారు. వారం లోపు తమకు సరైన న్యాయం జరక్కపోతే మాత్రం మిగతా జిల్లాల్లో కూడా ఈ సేవలను నిలిపేస్తామని హెచ్చరించారు.కల్యాణ కట్టల్లో పనిచేసే తమను పర్మినెంట్ చేస్తామని ఎన్నో ప్రభుత్వాలు ప్రకటించాయని, కానీ.. తమను మోసం చేస్తున్నాయి కానీ, పర్మినెంట్ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో కూడా తమకు



న్యాయం చేయకుంటే కళ్యాణ కట్టల్లో కూడా తలనీలాలను తీయబోమని తేల్చి చెప్పారు. తలనీలాలను కూడా దేవాలయాల్లో హైందవేతరులతోనే తీయించుకుంటారా? వారు బొట్టు పెట్టి తీస్తారా? అంటూ నాయీ బ్రాహ్మణులు నిలదీశారు.సెలూన్ షాపు ముసుగులో అక్రమంగా తుపాకుల అమ్మకం...

ఇదిలా ఉంటే సెలూన్ షాపు ముసుగులో అక్రమంగా తుపాకులు అమ్ముతున్న అంతర్రాష్ట్ర ముఠాను హైదరాబాదులో ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. యూపీలోని రాంపూర్‌కి చెందిన మహ్మద్ జీషన్ 2016లో తన కుటుంబంతో హైదరాబాద్ వచ్చాడు. సంతోష్ నగర్‌లో వుంటూ రక్షపురం, గోల్కొండ, బాలాపూర్‌లో హెయిర్ సెలూన్‌లు తెరిచాడు. తన స్నేహితుడు అమీర్ (24)ని కూడా సెలూన్‌లో భాగం చేశాడు.వీటి నుంచి వచ్చే డబ్బు తన జల్సాలకి సరిపోవడం లేదని, ఆయుధాల వ్యాపారం చేద్దామని నిర్ణయించుకున్నారు. దీంతో యూపీలో అక్రమ తుపాకుల తయారీదారులతో సంబంధాలు కలిగి వున్న మరో స్నేహితుడు అర్షిఖాన్‌ను సంప్రదించారు. ఐదు రకాల తుపాకులను తక్కువ ధరకు కొనుగోలు చేశాడు. వాటిని హైదరాబాద్ కి తీసుకొచ్చి, సంఘ వ్యతిరేక శక్తులకు 2 లక్షలకు విక్రయించడానికి తనవద్ద వుంచుకున్నాడు.ఈ విషయాన్ని పోలీసులు తెలుసుకున్నారు. వీరిని అరెస్ట్ చేశారు.దీనిని బట్టి పరిస్థితిని అర్థం చేసుకోవాలని ఈ సంఘటనను ప్రస్తావిస్తూ నాయీ బ్రాహ్మణులు వ్యాఖ్యానిస్తున్నారు.

# నగరంలో సందడి చేసిన సినీనటి నిధి అగర్వాల్

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)జూలై19:

హనుమకొండ నయీమ్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన గోయాజ్ లగ్జరీ సిల్వర్ జువెలరీ స్టోర్ ను శనివారం ప్రారంభించేందుకు సినీనటి నిధి అగర్వాల్ హాజరయ్యారు. నటి నిధి అగర్వాల్ చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు.స్టోర్ నిర్వాహకులు గులాబీ పూలను అందించి స్వాగతం పలికారు. అనంతరం అభిమానులు సెల్ఫీలతో ఫోజులిచ్చి



ఫోటోలు దిగారు. ముందుగా నటి అగర్వాల్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి స్టోర్ ను ప్రారంభించారు. అనంతరం అగర్వాల్ మాట్లాడుతూ మన్నికమైన నాణ్యత గల ఆభరణాల సంస్థ గోయాజ్ లగ్జరీ సిల్వర్ జ్యూలరీ స్టోర్ సంస్థ వేగంగా విస్తరిస్తుందన్నారు. హన్మకొండ నయంనగర్ లోని షాప్ 13వ స్టోర్ ని ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు. గోయాజ్ స్టోర్ ప్రారంభం నుంచి ఆగస్టు 3 వరకు అద్భుతమైన ఆఫర్లను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పవన్ కళ్యాణ్ తో నటించిన హరహర వీరమల్లు 24న రిలీజ్ అవుతుందని ప్రేక్షకులు ఆదరించాలని ఆమె ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్టోర్ నిర్వాహకులు వేములూరి రవిజేజ,ప్రియాంక, సిబ్బంది పాల్గొన్నారు.

# యశోద ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

## నమ్మశక్యం కాని ఫలితం

## ట్యూమర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## యశోద హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ కె.ఎస్ కిరణ్ కుమార్

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూలై 19: సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయంలో ఉన్న మహిళను కాపాడినట్లు సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ కె.యస్. కిరణ్ కుమార్ తెలిపారు. మెడ వెనుక భాగంలో ఏర్పడిన అరుదైన ట్యూమర్ ను మైక్రో సర్జరీ ద్వారా తొలగించి రోగిని ప్రాణాపాయం నుంచి కాపాడడం జరిగిందని తెలిపారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..అరుణ తూడి అనే 44 సంవత్సరాలు మహిళకు నెల రోజులుగా ఆకస్మికంగా మెడ ఎడమ భాగంలో వాపు , రెండు కాళ్ళ నొప్పి, చేతులలో పట్టు కోల్పోవటం, తలనొప్పి, వాంతులు, ఆకలి కోల్పోవటం వంటి లక్షణాలతో రావటం జరిగిందని, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎం ఆర్ ఐ తో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించమని, ట్యూబ్ ఆకారంలో ఉన్న కనితి ని గుర్తించడం జరిగిందన్నారు. ఇది చాలా అరుదైన ప్రమాదకరమైన ట్యూమర్ అని ,ఇది మెదడును ఒత్తిడికి గురి చేస్తు,ఇంకా ఎడమ కరోటిడ్ స్పేస్ లోకి విస్తరించి అంతర్గత వెర్టిబ్రల్ ఆర్టరీలపై ఒత్తిడి పెంచుతుందని,దీన్ని “శ్వానోమా”గా నిర్ధారించటం జరిగిందన్నారు.వైద్య బృందం రెండు దశల శస్త్ర చికిత్సలో భాగంగా మొదటి దశలో మెడ ముందు భాగం నుంచి ప్రవేశించి, అంతర్గత కరోటిడ్ ఆర్టరీని ట్యూమర్ నుండి వేరు చేయడం జరిగిందని వివరించారు.రెండవ దశలో, రోగిని వెనక్కు తిప్పి (ప్రమ్ పొజిషన్లో) మెడ వెనుక భాగం ద్వారా శస్త్ర చికిత్స చేసి, సి1 ఆర్చ్ను అతి జాగ్రత్తగా వెర్టిబ్రల్ ఆర్టరీకు అంటుకున్న ట్యూమర్ ను వేరుచేసి పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. ఈ క్లిష్టమైన ట్యూమర్ ను తొలగించడానికి అత్యాధునిక కలర్




డాప్లర్ ఇంట్రా ఆపరేటివ్, యం.ఆర్.ఐ.ని ఉపయోగించటం జరిగిందన్నారు.శస్త్ర చికిత్స సమయంలో న్యూరోమానిటరింగ్ ను ఉపయోగించి నరానికి సంబంధిత పర్యవేక్షణను నిర్వహించామని,శస్త్ర చికిత్స అనంతరం రోగికి ఎడమచేతిలో నొప్పి తగ్గిందని, పట్టుదల మెరుగుపడిందని, కొత్తగా ఎలాంటి నర సంబంధిత లోపాలు కనిపించలేదని వెల్లడించారు. పేషంటు 5 నెలల తరువాత పూర్తిగా కోలుకొని సాధారణ జీవితం గడుపుతోందని, ట్యూమర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్ను సంప్రదించి తగిన చికిత్సలు ఉండాలని సూచించారు.ఈ విజయవంతమైన శస్త్ర చికిత్సకు సహకరించిన వైద్య బృందాన్ని యశోదా హాస్పిటల్స్ యాజమాన్యం అభినందించిందని డాక్టర్ కె .ఎస్ .కిరణ్ కుమార్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ ఏజిఎం చంద్రశేఖర్, బాధితురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి : బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 19: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు



చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు)బిఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ నల్లకుంటలో గల రాష్ట్ర కార్యాలయంలో దండి వెంకట్ అధ్యక్షతన జరిగిన పార్టీ రాష్ట్ర కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది బహుజన శ్రామిక కులాల ప్రజలు ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న అర్హులైన నిరుపేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసి ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు. బీసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, అగ్రకుల పేదలైన బహుజన కార్పొరేషన్ లకు జనాభా దామాషా ప్రకారం నిధులు మంజూరు చేసి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టులకు తగిన నిధులు మంజూరు చేయించడంలో రాష్ట్రం ఎన్నికైన 8 మంది పార్లమెంటు సభ్యులు ఉత్సవ విగ్రహాల్లా మిగిలి పోయారని చెప్పారు. ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించడంలో బీఆర్ఎస్ పార్టీ వైఫల్యం చెందిందని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా సూర్యప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ది రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సబ్బని లత, ఎలిమినేటి శ్రీశైలం, సహాయ కార్యదర్శి వడ్ల సాయి కృష్ణ, మారోజు సునిల్, పాండు నాయక్, వెంకటేష్, అరుణ, ప్రభు లింగం, నాగరాజు, గంగాధర్, సమ్మయ్య, చైతన్, తదితరులు అన్ని జిల్లాలకు చెందిన పార్టీ కన్వీనర్ లు పాల్గొన్నారు.

# ఎండిఆర్ హైస్కూల్లో స్టూడెంట్ క్యాబినెట్ ఎలక్షన్స్ నిర్వహణ





సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 19:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ ఎండిఆర్ హైస్కూల్ నందు శనివారం స్టూడెంట్ క్యాబినెట్ ఎలక్షన్స్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఓటర్లుగా విద్యార్థులు పాల్గొన్నారు. పోటీ చేసే అభ్యర్థులు 8వ తరగతి 9వ తరగతి విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. ఇట్టి ఎన్నికలను ప్రతి సంవత్సరం ఎం డి ఆర్ హైస్కూల్ నందు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నటువంటి విధానం. ఇట్టి స్టూడెంట్ క్యాబినెట్ ఎలక్షన్ దృష్టిలో ఉంచుకొని ముఖ్యఅతిథిని మండల నోడల్ ఆఫీసర్ బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎం జడ్పీహెచ్ఎస్ హుజూర్ నగర్, ఎం డి ఆర్ విద్యాసంస్థ చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి, ఎం డి ఆర్ విద్యాసంస్థ ప్రిన్సిపల్ నలబోలు భూపాల్ రెడ్డి, ఏఓ పింగళి నర్సిరెడ్డి, విద్యార్థి ఎన్నికలలో అతిథులుగా పాల్గొన్నారు. ఎలక్షన్లు ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నిర్మాణంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని దాని కొరకు ఇప్పటినుంచే ఒక ప్రణాళిక నిర్వహించాలని మన దేశం ఎన్నికల ద్వారా అనగా ప్రజాస్వామ్యం ద్వారా పరిపాలించ బడుతుందని విద్యార్థులకు తెలియజేస్తున్న ఎం డి ఆర్ హై స్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు అలాగే విద్యార్థిని విద్యార్థులకు బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎం డి ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మే రెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఎం డి ఆర్ విద్యాసంస్థ ప్రిన్సిపల్ నలబోలు భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ విద్యాసంస్థలందు స్టూడెంట్ ఎలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని, ఎందుకంటే విద్యార్థులను దేశ భవిష్యత్తు నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించే విధంగా తయారు చేయడం తమ పాఠశాల బాధ్యతగా స్వీకరిస్తామన్నారు. సభను ఉద్దేశించి ఏవో నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధిని సాధించాలన్నారు. కార్యక్రమంలో రిటర్నింగ్ ఆఫీసర్ గా ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్ రెడ్డి వ్యవహరించగా ప్రిసైడింగ్ ఆఫీసర్ గా బానోతు రమేష్ వ్యవహరించారు. ఇట్టి కార్యక్రమంలో ఎన్నికల అధికారులుగా వెంకట్ రెడ్డి, శ్రీను,నరసింహారావు,కృష్ణ,చినబాబు, భద్రాద్రి బాబు,మోయిన్,సైదులు మమత,సారిక మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

# సీసీటీవీ ఆధునికీకరణ - నిర్మల్ కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం. సిబ్బంది ప్రజల రక్షణ కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి: జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 19: నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న సీసీటీవీ నెట్ వర్క్ ను మరింత బలోపేతం చేయడానికి జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల ఐపిఎస్,పోలీసు సిబ్బంది తో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సీసీ కెమెరాలను సమగ్రంగా సేకరించి, కమాండ్ కంట్రోల్ వ్యవస్థకు అనుసంధానం చేయడం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బ్లూ కోల్ట్‌లు, పెట్రో కార్లు, కమ్యూనిటీ కాంటాక్ట్ కెమెరాలు మరియ “నేను సైతం” ప్రోగ్రాం ద్వారా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల సమాచారాన్ని ప్రతి పోలీస్ స్టేషన్ సిబ్బంది భౌతికంగా పరిశీలించి, 10 రోజుల్లోగా అప్‌డేట్ చేయనున్నారు,ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కెమెరాలకు నెట్‌వర్క్ (ఇంటర్నెట్ కనెక్షన్) ను అందుబాటులోకి తీసుకురానున్నారు.ఆలయాలు, మసీదులు,బస్టాండ్లు, ప్రభుత్వ ఆసుపత్రులు,మార్కెట్ ప్రాంతాలు, పాఠశాలలు,వంటి కీలక ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాల్లో ఉన్న కెమెరాలను నిర్మల్ కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేయడం జరుగుతుంది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మాట్లాడుతూ..ఈ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా భద్రతా వ్యవస్థ మరింత




సమర్థవంతంగా మారుతుందని తెలిపారు. ప్రజల భద్రత, నేర నివారణ, మరియు పబ్లిక్ మానిటరింగ్ లో ఇది ఒక ముందడుగు అని పేర్కొన్నారు.అంతే కాకుండా,బ్లూ కోల్ట్‌లు మరియు పెట్రో కారు సిబ్బంది ప్రజల రక్షణ కోసం నిరంతరం కార్యచరణలో ఉండటం అభినందనీయం అన్నారు. వారు చేస్తున్న సేవలు, సీసీ కెమెరాల ఆధునికీకరణ కార్యక్రమంలో వారి భాగస్వామ్యం చాలా కీలకమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ, సిబ్బందిని ఆదేశించారు.

# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి : రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య











(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూలై 19 : స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ఎం.రమేష్, సంకెపల్లి సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి.వినయ్ కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్ లు ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ద్వారా విడుదల అయిన నిధులు, వాటి వెచ్చింపు వివరాలను గణాంకాల ద్వారా వెల్లడించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని అన్నారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు.

అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. కొత్త గ్రామ పంచాయతీలుగా మారిన తండాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ ను వినియోగిస్తే కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు. ప్రయోగాత్మకంగా చిన్న గ్రామ పంచాయతీలలో సోలార్ విద్యుత్ విధానాన్ని అమలు చేస్తూ, క్రమంగా అన్ని స్థానిక సంస్థలకు విస్తరిస్తూ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను ఆదర్శంగా నిలపాలని చైర్మన్ సూచించారు. అదేవిధంగా నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని తెలికారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. సమీక్షా సమావేశంలో. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, చందర్ నాయక్, నిజామాబాద్ ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లు, జెడ్పీ సీఈఓలు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాగా, ఉమ్మడి జిల్లా సమీక్షకు హాజరైన రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి.వినయ్ కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్, నిజామాబాద్ సీ.పీ సాయి చైతన్య తదితరులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.




# గిల్ సహజసిద్ధ 'కెప్టెన్సీ' మెటీరియల్ అని ఎప్పుడో తెలుసు: కేన్

: రోహిత్ శర్మ తర్వాత భారత టెస్టు పగ్గాలను శుభ్‌మన్ గిల్ అందుకొన్నాడు. ఐపీఎల్‌లో మినహా.. దేశవాళీలో గిల్‌కు పెద్దగా కెప్టెన్సీ అనుభవం లేదు. అయినా, ఇంగ్లాండ్ పర్యటనలో సారథిగానూ, బ్యాటర్‌గానూ చాలా చక్కటి ప్రదర్శన చేస్తున్నాడు. అయితే, గిల్ కెప్టెన్ మెటీరియల్ అని తనకు ముందే తెలుసని న్యూజిలాండ్ మాజీ సారథి కేన్ విలియమ్సన్ వ్యాఖ్యానించాడు. అతడి కెరీర్ తొలినాళ్లలోనే గుర్తించినట్లు పేర్కొన్నాడు.

" గిల్ బాధ్యతాయుతంగా ఉండే తీరు బాగుంది. శుభ్‌మన్‌కు సారథ్యం నప్పుతుందని ఎప్పుడో భావించా. ఫ్రాంచైజీతో పోలిస్తే అంతర్జాతీయంగా జాతీయ జట్టుకు కెప్టెన్సీ బాధ్యతలు నిర్వర్తించడం విభిన్నమైంది. ఇప్పుడు గిల్‌ను చూస్తుంటే చాలా తెలివిగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు అనిపిస్తోంది. ఇదంతా సహజసిద్ధంగా వస్తేనే ఇలా అలవాటు అవుతుంది. ఐపీఎల్‌లో నేను కూడా గిల్ నాయకత్వంలో ఆడా. అక్కడ వ్యవహరించాల్సిన తీరు వేరు. దేశానికి వచ్చేసరికి అదనపు ఒత్తిడి కూడా ఉంటుంది" అని కేన్ వెల్లడించాడు.

ప్రపంచస్థాయి బ్యాటర్..

" శుభ్‌మన్ గిల్ ప్రపంచ స్థాయి బ్యాటర్ అనడంలో అనుమానమే లేదు. ఇంగ్లాండ్‌లో ఇలా ఆడటంలో నాకేమీ ఆశ్చర్యం కలగలేదు. ఇప్పుడీ అనుభవం తప్పకుండా భవిష్యత్తుకు ఉపయోగపడుతుంది. డ్యూక్స్ బంతులను ఇంగ్లాండ్ పిచ్ కండీషన్లలో ఆడటం తేలికైన విషయం కాదు. కెప్టెన్‌గా తొలి సిరీస్‌లోనే భారీగా పరుగులు చేయడం ఎప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తుంది. సారథ్యం తీసుకున్న తొలి నాళ్లలోనే ఉన్నాడు కాబట్టి.. ఇంగ్లాండ్ పర్యటన పాఠాల నుంచి చాలా నేర్చుకొనే అవకాశం ఉంది" అని కేన్ వెల్లడించాడు. ఇప్పటికే ఇంగ్లాండ్‌లో మూడు టెస్టుల్లోనే 600ం పరుగులు చేసిన గిల్ చాలా రికార్డులను అధిగమించాడు.

# జడేజా.. అత్యంత విలువైన ఆటగాడు



గంభీర్

లండన్: లార్డ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో టెస్టులో భారత జట్టును గెలిపించడం కోసం గొప్ప పోరాటమే చేశాడు రవీంద్ర జడేజా. అవతలి ఎండ్‌లో టెయిలెండర్లను కాచుకుంటూ, మరో ఎండ్‌లో ఒక్కో పరుగూ కూడగడుతూ జట్టును విజయానికి దగ్గరగా తీసుకెళ్లాడు. కానీ ఇంకో 23 పరుగులు చేస్తే గెలిచే స్థితిలో ఆఖరి వికెట్ పడిపోవడంతో నిరాశ తప్పలేదు. భారత్ ఓడినా జడ్డూ పోరాటం మాత్రం అందరినీ ఆకట్టుకుంది. అందుకే అతణ్ని జట్టులో అంతర్గతంగా సత్కరించారు. జడేజాను అత్యంత విలువైన ఆటగాడిగా పేర్కొంటూ కోచ్ గంభీర్, సహచరులు అతణ్ని కొనియాడారు. దీనికి సంబంధించిన వీడియోను బీసీసీఐ టీవీ పోస్ట్ చేసింది. "అది అసాధారణ పోరాటం. చివరి రెండు టెస్టుల్లో జడ్డూ బ్యాటింగ్ మరో స్థాయికి చేరింది. తనను చాలా ఏళ్లుగా చూస్తున్నా. బ్యాటింగ్‌ను ఎంతో మెరుగుపరుచుకున్నాడు. తన డిఫెన్స్ దుర్భేధ్యంగా ఉంటోంది. ఇప్పుడు అసలైన బ్యాటర్‌లా కనిపిస్తున్నాడు" అని గంభీర్ పేర్కొన్నాడు.

# ప్రజల సమస్యల పరిష్కారమే మున్సిపాలిటీకి ప్రాధాన్యం: కమీషనర్ హన్మంతరెడ్డి




సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 19:

100 రోజుల పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం స్థానిక 42వ వార్డులో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సి.హెచ్.హన్మంతరెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చక్కటి అవగాహన కలిగి, వాటి పరిష్కారానికి ముందుండాల్సిన బాధ్యత మున్సిపాలిటీదేనన్నారు. ప్రతి వార్డులో చోటు చేసుకున్న సమస్యలపై తక్షణమే స్పందించేలా అధికారులను ఆదేశించామన్నారు.వార్డులోని రోడ్లు, డ్రైనేజీ, కూపన్ల పంపిణీ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలపై స్థానికులు చేసిన ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు డీ.ఇ .సత్యారావు , సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,టిపిఇ ఉయ్యాల సోమయ్య ,మాజీ కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ ,చలమళ్ళ నర్సింహా ,ఏ.ఇ తిరుమలయ్య ,వార్డు అధికారి రామసాని ప్రణీత ,టీఎంసీ శ్వేత,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్,రుద్రంగి రవి,పాండురంగా చారి,స్థానిక పెద్దలు పాల్గొని అభివృద్ధిపై పలువురు సూత్రప్రాయ సూచనలు చేశారు.

# జవహర్ నవోదయ విద్యాలయంలో మౌలిక వసతులను ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 19: జవహర్ నవోదయ విద్యాలయంలో మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శనివారం సూర్యాపేట పట్టణంలోని రెడ్డి హాస్టల్ నందు ఏర్పాటుచేసిన జవహర్ నవోదయ విద్యాలయంను అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి జవహర్ నవోదయ విద్యాలయం ప్రారంభం అవుతుంది కాబట్టి విద్యార్థుల కొరకు ఏర్పాటుచేసిన బెంచీలు,త్రాగు నీరు కొరకు ఆర్వో ప్లాంట్,వంట గది,వంట సామాగ్రి,డైనింగ్ హాల్,టాయిలెట్స్,అలాగే లైబ్రరీ కొరకు టేబుల్స్ లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవరావు, డిఈ ఓ అశోక్,తహసీల్దార్ కృష్ణయ్య,జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్, తెలంగాణ రాష్ట్ర విద్యా మరియు సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డి ఈ రమేష్, ఏ ఈ ఓబుల్,అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పంత్‌తో ఎలా?



రిషబ్ పంత్.. ప్రస్తుతం భారత టెస్టు జట్టులో సూపర్ ఫామ్‌లో ఉన్న బ్యాటర్లలో ఒకడు. అండర్సన్-తెందుల్కర్ ట్రోఫీలో అత్యంత నిలకడగా ఆడుతున్న ఆటగాళ్లలోనూ అతనొకడు. 425 పరుగులతో సిరీస్‌లో రెండో అత్యధిక పరుగుల వీరుడిగా కొనసాగుతున్నాడు ఈ విధ్వంసక వికెట్ కీపర్. అలాంటి బ్యాటర్‌ను నాలుగో టెస్టులో ఆడించాలా వద్దా అని అయోమయానికి గురవుతోంది టీమ్ఇండియా. అతణ్ని ఆడించినా కష్టమే.. ఆడించకపోయినా కష్టమే అన్నట్లుంది పరిస్థితి.

మిగతా ఫార్మాట్లతో పోలిస్తే టెస్టుల్లో రిషబ్ పంత్ ఎంతో కీలకం. తన కెరీర్లో ఉత్తమ ప్రదర్శనలు ఎక్కువగా టెస్టుల్లో నమోదైనవే. ఆస్ట్రేలియాలో రెండుసార్లు టీమ్ఇండియా చరిత్రాత్మక సిరీస్ విజయాలు సాధించడంలో అతడి పాత్ర కీలకం. ఇంగ్లాండ్‌లోనూ మంచి రికార్డుతో ఈ పర్యటనకు వచ్చిన అతను.. ఈసారి మరింతగా రాణిస్తున్నాడు. 3 టెస్టుల్లో 2 శతకాలు, 2 అర్ధశతకాలతో అదరగొట్టాడు. అయితే మూడో టెస్టులో తొలి రోజు వికెట్ కీపింగ్ చేస్తుండగా.. బుమ్రా బంతి తగిలి అతడి ఎడమ చూపుడు వేలికి గాయమైంది. దీంతో ఆ రోజంతా మైదానానికి దూరమయ్యాడు. తర్వాతి రోజు బ్యాటింగ్‌కు వచ్చాడు. విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం విఫలమయ్యాడు. పంత్ బ్యాటింగ్ చేస్తుండగా అతడిని వేలి గాయం ఇబ్బంది పెట్టింది. అయినా ఓర్చుకుని ఆడాడు. ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లోనూ అతను వికెట్ కీపింగ్ చేయలేదు. ఈ మ్యాచ్ తర్వాత, నాలుగో టెస్టుకు ముందు 8 రోజుల విరామం వచ్చింది. అయినా సరే పంత్ వేలి గాయం పూర్తిగా మానే సంకేతాలు లేవని తెలుస్తోంది. అతను మాంచెస్టర్‌లో బ్యాటింగ్ మాత్రమే చేయగలడట. వికెట్ కీపింగ్ చేస్తే గాయం మానడం కష్టమవుతుంది. అందుకని అతణ్ని స్పెషలిస్టు బ్యాటర్‌గా ఆడించి, ధ్రువ్ జురెల్‌ను వికెట్ కీపర్ బ్యాటర్‌గా తీసుకోవాలని జట్టు యాజమాన్యం భావిస్తోంది. జురెల్ కోసం తొలి మూడు టెస్టుల్లో విఫలమైన కరుణ్ నాయర్‌ను పక్కన పెట్టే అవకాశముంది. అయితే పంత్‌ను స్పెషలిస్టు బ్యాటర్‌గా తీసుకోవాలన్న నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మాజీ కోచ్, వ్యాఖ్యాత రవిశాస్త్రి దీన్ని తప్పుబడుతున్నాడు. వికెట్ కీపింగ్ చేస్తే గాయం తీవ్రత పెరుగుతుందంటే.. అతను ఫీల్డింగ్ చేస్తే ఇబ్బంది తలెత్తదా అని ఆయన ప్రశ్నిస్తున్నాడు. వికెట్ కీపింగ్‌లో గ్లోవ్స్ రక్షణ అయినా ఉంటుందని.. అవి కూడా లేకుండా ఫీల్డింగ్ చేస్తే చాలా కష్టమని ఆయన అభిప్రాయపడ్డాడు. పంత్ వికెట్ కీపింగ్ చేయలేని స్థితిలో అతణ్ని పక్కన పెట్టి, మరో బ్యాటర్‌ను ఎంచుకోవడమే మంచిదని ఆయన పేర్కొన్నాడు. రవిశాస్త్రి అభిప్రాయంతో చాలామంది ఏకీభవిస్తున్నారు. పంత్ కీలక బ్యాటరే అయినప్పటికీ.. అతడి స్థానాన్ని భర్తీ చేయడం కష్టమే అయినప్పటికీ.. ప్రస్తుత పరిస్థితుల్లో తనను ఆడించకపోవడమే మంచిదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఈ సిరీస్ తొలి మ్యాచ్‌లో ఆడించి, తర్వాత పక్కన పెట్టేసిన తమిళనాడు యువ బ్యాటర్ సాయి సుదర్శన్‌ను జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్లు కూడా వినిపిస్తున్నాయి. కరుణ్‌కు మూడు టెస్టుల్లో అవకాశాలు ఇచ్చిన జట్టు యాజమాన్యం.. సుదర్శన్ విషయంలో మాత్రం కఠినంగా వ్యవహరించింది. తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో డకౌటైన సుదర్శన్.. రెండో ఇన్నింగ్స్‌లో 30 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. మెరుగైన టెక్నిక్ ఉన్న అతడికి మరిన్ని అవకాశాలు ఇస్తే జట్టులో కుదురుకునే అవకాశముంది.

# బయోపిక్‌లన్నీ చాలా వరకూ కల్పితాలే: 'మయసభ'పై దర్శకుడు దేవా కట్టా

హైదరాబాద్: ఓపెన్‌గా బయోపిక్ అని ప్రకటించిన కథలన్నీ కల్పితాలేనని దర్శకుడు దేవా కట్టా అన్నారు. ఆయన దర్శకత్వంలో ఆది పినిశెట్టి, చైతన్య రావు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మయసభ' ( . సోనీలివ్ ఒరిజినల్‌గా ఇది సిద్ధమైంది. ఆగస్టు 7వ తేదీ నుంచి ఇది స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రానుంది. ఇద్దరు స్నేహితులు.. రాజకీయ ప్రత్యర్థులుగా ఎలా మారారనే ఆసక్తికర కథాంశంతో దీన్ని రూపొందించినట్లు టీమ్ తెలిపింది. ఇందులో చూపించిన కీలక పాత్రలు తెలుగు ప్రజలకు సుపరిచితులైన ఇద్దరు ఉద్దండ నాయకుల ఆహార్యాన్ని పోలి ఉండటం, వారి జీవితాలకు దగ్గర ఉ ఒడటంతో సామాజిక మాధ్యమాల వేదికగా చర్చ మొదలైంది. ఇదే విషయం ట్విటర్‌లో పెట్టిన ఓ పోస్టుకు దేవా కట్టా సమాధానం ఇచ్చారు.




"దర్శకుడు దేవా కట్టా గారు.. మీరు 'ఇది క్రియేటివ్' అని చెప్పినా ప్రజలు మాత్రం క్రియేటివిటీ వెనుక రియాల్టీ గోస ఉంది' అంటున్నారు. ఇప్పుడు ఈ తీర్పును ఎలా సమర్థించుకుంటారో" అని పోస్ట్ పెట్టగా, అందుకు దేవా కట్టా స్పందిస్తూ... "ఓపెన్‌గా బయోపిక్ అని ప్రకటించిన కథలు కూడా కల్పితాలే. 70, 80 ఏళ్ల ఒక వ్యక్తి జీవితాన్ని ఎవరైనా మూడు గంటల్లో కల్పితం లేకుండా చెప్పగలరా? ఉన్నతమైన మానవీయ భావాల్ని పెంచడానికి రాసే కథలు అంతకన్నా కల్పితం. ప్రతి రాజకీయ ప్రక్రియకీ ఇదే ధ్యేయం. శత్రుత్వాన్ని పెంచడం కాదు. ఈ పాత్ర పేరు కృష్ణమ నాయుడు పేదరికం, నత్తి లాంటి బలహీనతల్ని అధిగమించి నాయకుడిగా ఎదిగిన పాత్ర" అంటూ పేర్కొన్నారు.

ఏపీ చరిత్రను మలుపు తిప్పిన రాజకీయ పరిణామాల చుట్టూ దేవా కట్టా ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఆగస్టు 7వ తేదీ నుంచి సోనీలివ్‌లో తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.

# 'మెగా 157' లీక్స్.. స్పందించిన నిర్మాణ సంస్థ

చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. 157 (మెగా 157), (చిరు అనిల్) వర్కింగ్ టైటిల్స్‌తో ఇది ప్రచారంలో ఉంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కేరళ పరిసర ప్రాంతాల్లో జరుగుతోంది. అయితే, ఇందులోని ఓ సన్నివేశం షూటింగ్‌కు సంబంధించిన చిత్రాలను కొందరు రికార్డు చేసి సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆ దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి. తాజాగా దీనిపై నిర్మాణసంస్థ స్పందించింది. అనధికారికంగా షూటింగ్ రికార్డు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.



"ఈ సినిమాకు సంబంధించిన కొన్ని అనధికార వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. అవి మా దృష్టికి వచ్చాయి. మా అనుమతి లేకుండా సెట్స్ నుంచి కంటెంట్ రికార్డు చేయొద్దని కోరుతున్నాం. అలాచేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పనుల వల్ల మా షూటింగ్‌కు అంతరాయం కలగడమే కాకుండా దీనికోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న టీమ్ అందరినీ బాధ పెట్టినట్లే అవుతుంది. దీనికి సంబంధించిన ఫొటోలను ఎవరూ షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. ఎంతో ప్రేమతో ఈ సినిమాను రూపొందిస్తున్నాం. అధికారిక సమాచారాన్ని మాత్రమే షేర్ చేయాలని అభిమానులను కోరుతున్నాం" అని నిర్మాణ సంస్థ ఓ నోట్‌ను విడుదల చేసింది.

కామెడీ నేపథ్యంలో రూపొందుతోన్న ఈ సినిమాలో చిరంజీవి సరసన నయనతార నటిస్తున్నారు. అగ్ర కథానాయకుడు వెంకటేశ్ అతిథి పాత్రలో కనిపించనున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. చిరు.. ఇందులో తన అసలు పేరుతో (శంకర్ వరప్రసాద్ పాత్రలో) నటించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు 'మన శివ శంకర్ వరప్రసాద్ గారు' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

# ఆ జ్ఞాపకాలే 'ఏ.ఐ.ఆర్' సిరీస్‌కి స్ఫూర్తి

సరికొత్త కంటెంట్‌తో ప్రేక్షకుల్ని అలరిస్తోంది ఈటీవీ విన్. స్వచ్ఛమైన వినోదం పంచడమే లక్ష్యంగా ప్రతి వారం వినూత్నమైన కథల్ని ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకొస్తోంది. అందులో భాగంగానే ఇటీవల 'ఏ.ఐ.ఆర్: ఆల్ ఇండియా ర్యాంకర్స్' సిరీస్ వచ్చింది. అటు కుర్రకారుతోపాటు, ఇటు కుటుంబ ప్రేక్షకుల్నీ మెప్పిస్తోందీ సిరీస్.

'ఏ.ఐ.ఆర్: ఆల్ ఇండియా ర్యాంకర్స్'కి లభిస్తున్న స్పందన ఎలా ఉంది?

మా కథని మాకు మళ్లీ చెప్పినట్టు ఉ ఒదని, మా జీవితంలోని ఇంటర్ మీడియట్ రోజుల్ని మరోసారి తెరపై చూసుకున్నామని చాలా మంది ఫోన్లు చేస్తున్నారు. తెలియని వాళ్ల నుంచి కూడా సందేశాలు, కాల్స్ వస్తున్నాయి. ఈ స్పందన ఎంతో తృప్తినిచ్చింది. కథ రాసుకున్న తర్వాత నిర్మాతలు సూర్య వాసుపల్లి, సందీప్‌రాజ్‌లకు, ఈటీవీ విన్ బృందానికి చెబుతున్నప్పుడు ప్రతి ఒక్కరూ కనెక్ట్ అయ్యేవారు. మాకూ ఇలా జరిగిందంటూ వాళ్ల అనుభవాల్ని తిరిగి కథలుగా చెప్పేవారు. ఇంతగా కనెక్ట్ అవుతున్నారేమిటి, ఆ స్థాయిలో ఈ కథని తెరపైకి తీసుకురాగలనా అని అప్పుడప్పుడూ నాకే భయం కలిగేది. కానీ నిర్మాతలు, ఈటీవీ విన్ సహకారంతో నేను అనుకున్నదానికంటే ఘనంగా ఈ సిరీస్ సిద్ధమై ప్రేక్షకుల ముందుకొచ్చింది. సీనియర్ నటులు సునీల్‌తోపాటు, ఇతర నటులు, సాంకేతిక బృందం గొప్ప పనితీరుని కనబరిచింది.




ప్రత్యేకంగా ఇంటర్మీడియట్ జీవితం నేపథ్యంలో సిరీస్ తీయడానికి మీకు ప్రేరణనిచ్చిన విషయాలేమిటి?

పిల్లలు స్కూల్‌లో ఉన్నంతసేపూ వాళ్లని తల్లిదండ్రులు చిన్న పిల్లల్లాగే చూస్తారు. అదే ఇంజినీరింగ్, గ్రాడ్యుయేషన్‌లో చేరగానే ఎంతో కొంత పెద్దవాళ్లైపోయారనే ఓ ధోరణిని కనబరుస్తుంటారు. ఇంటర్మీడియట్ మాత్రం అదొక ప్రత్యేకమైన దశ. అప్పుడు తప్పు చేస్తే ఇంకా చిన్న పిల్లాడు అనుకుంటున్నావా అంటారు. అలా అని కొంచెం ఏదైనా ఎక్కువ మాట్లాడితే అప్పుడే పెద్దవాడివైపోయానని అనుకుంటున్నావా అంటారు. తమ పిల్లల గురించి తల్లిదండ్రుల్లోనే ఒక రకమైన గందరగోళం కనిపిస్తుంది. ఈ దశలో చాలా డ్రామా ఉ ఒటుంది. తెలిసీ తెలియని ఆ రోజుల్లో చాలా జ్ఞాపకాలే ఉంటాయి. ఆ జీవితాన్నే కథగా చెప్పాలనుకున్నా. ఇప్పటివరకూ మన తెలుగులో ఇంటర్ నేపథ్యంలో సిరీస్‌లు రాలేదు. సినిమాలు కూడా 'కొత్త బంగారు లోకం' తర్వాత ఏవీ రాలేదు. అందులో కూడా ఇంటర్ ప్రపంచం అరగంటే కనిపిస్తుంది, ఆ తర్వాత ఎక్కువగా ప్రేమకథే! అలా కాకుండా, కేవలం ఇంటర్ ప్రపంచం చుట్టూనే ఈ కథ రాసుకున్నా. అందుకే జోక్స్ కూడా మ్యాథ్స్, కెమిస్ట్రీపైన ఇలా ఆ ప్రపంచం చుట్టూనే ఉంటాయి. అక్కడ పాత్రలకి ఎదురయ్యే సమస్యలు కూడా సినిమాటిక్‌గా కాకుండా, పరీక్షల విషయంలో పిల్లలు పడే ఒత్తిడి, అందులో తప్పులు, పర్యవసనాలు వీటి చుట్టూనే కథ తిరుగుతూ ఉంటుంది.

కార్పొరేట్ విద్యాసంస్థలు, నేటి విద్యా విధానంపై కూడా వ్యంగ్యాస్త్రాల్ని సంధించారు కదా?

ఒక దశలో అలా అనిపించొచ్చు కానీ, మేం అటువైపు దృష్టి పెట్టలేదు. ఇందులో ప్రధానంగా మూడు విషయాలపై దృష్టిపెట్టా. పిల్లలు, తల్లిదండ్రులు, విద్యా సంస్థలు. కార్పొరేట్ సంస్థల్ని తప్పు పట్టడం సులువు కావొచ్చు కానీ, తల్లిదండ్రులు పిల్లల్ని అక్కడ చేర్పించడానికే ఆసక్తి చూపుతుంటారు కదా. సమాజం ఎలా ఉంటుందో, అందులో నుంచి పుట్టుకొచ్చినవన్నీ అలాగే ఉంటాయని నా నమ్మకం. కార్పొరేట్ కళాశాలలు అలా ఉండటానికి కారణం మన మధ్య తరగతి ఆలోచనలు, ఆశలు, తల్లిదండ్రులు, వాళ్ల కలలే. మనం మారితే కళాశాలలు అలా ఉండవు కదా. ఆ విషయం ప్రతిబింబించేలాగే...విద్యార్థుల భావోద్వేగాలు, కళాశాలలవైపు ఉండే ఒత్తిళ్లని ఇందులో చూపించే ప్రయత్నం చేశాం.

సిరీస్‌గానే ఎందుకు చేయాలనుకున్నారు, సినిమాగా తీయకపోవడానికి కారణం ఏదైనా ఉందా?

ముందస్తు ప్రదర్శనలు వేసి చూపించినప్పుడు చాలా మంది ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. సినిమా అంటే ఎక్కడో ఒక చోట, ఎన్నో కొన్ని లార్జర్ దేన్ లైఫ్ అంశాలు ఉండాల్సిందే. కానీ ఈ కథని నేను చెప్పాలనుకున్న విధానం వేరు. సినిమాటిక్ ప్రేమ కానీ, సినిమాటిక్ కష్టాలు అసలేమాత్రం కనిపించకుండా ఎంచుకున్న ప్రపంచానికి ఫిక్స్ అయిపోయి, వాస్తవానికి దగ్గరగా ఉండేలా కథ చెప్పాలనుకున్నా. అందుకు సిరీస్‌గా తీయడమే సరైన నిర్ణయం అనిపించింది. సిరీస్ అయితే ఎక్కువ కథని, ఎక్కువసేపు చెప్పే వెసులుబాటు ఉంటుంది.

రెండో భాగం కూడా ఉందనే సంకేతాలతో తొలి భాగాన్ని ముగించారు కదా, రెండో భాగం సిరీస్‌కి కథ సిద్ధమైందా?

తొలి భాగం కథ రాస్తున్నప్పుడే రెండో భాగంపై కొన్ని ఆలోచనలు వచ్చాయి. స్క్రిప్ట్ పక్కాగా రాయాల్సి ఉంది. అది పూర్తవ్వగానే రెండో భాగం సిరీస్‌ని మొదలు పెడతాం.

మీ నేపథ్యమేమిటి?

మాది విశాఖపట్నం. ఐదేళ్లు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశా. 'తండేల్' కథ కోసం రచయిత కార్తీక్ తీడ దగ్గర అసోసియేట్ రచయితగా పనిచేశా. ఆ తర్వాత ఈ కథ రాసుకున్నా. ఈటీవీ విన్, నిర్మాతలు సూర్య వాసుపల్లి, సందీప్‌రాజ్ ప్రోత్సాహంతో దర్శకత్వం చేశా. సినిమాల కోసం ఐదు స్క్రిప్టులు సిద్ధం చేసి పెట్టుకున్నా.

# ముందురోజే 'హరి హర వీరమల్లు' పెయిడ్ ప్రీమియర్.. పెంచిన టికెట్ ధరలివే

అమరావతి: పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతికృష్ణ దర్శకులు. నిధి అగర్వాల్ కథానాయిక. ఏఎం రత్నం నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతి ఇస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.




సినిమా విడుదలైన మొదటి రెండు వారాలు రేట్లు పెంచేందుకు అనుమతి ఇవ్వాలని చిత్ర నిర్మాత ప్రభుత్వాన్ని కోరగా, కేవలం మొదటి 10 రోజులకే రేట్లు పెంచడానికి ప్రభుత్వం అవకాశమిచ్చింది. అంటే జులై 24 నుంచి ఆగస్టు 2 వరకూ పెంచిన టికెట్ ధరలు అమల్లో ఉంటాయి. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒక్కో లోయర్ క్లాస్‌పై రూ.100 (జీఎస్టీతో కలిపి) అప్పర్ క్లాస్‌పై రూ.150 (జీఎస్టీతో కలిపి) పెంచుకునే వెసులుబాటు కల్పించగా, మల్టీప్లెక్స్‌లో రూ.200 (జీఎస్టీతో కలిపి) వరకు పెంచేందుకు అనుమతి ఇచ్చింది. అలాగే విడుదలకు ముందు రోజైన జులై 23న (బుధవారం) రాత్రి 9గంటల పెయిడ్ ప్రీమియర్‌కు కూడా పచ్చజెండా ఊపింది. ఈ టికెట్ ధర రూ.600 (జీఎస్టీ అదనం) నిర్ణయించారు. ఎంపిక చేసిన కేంద్రాల్లో మాత్రమే ఈ షోకు అనుమతి ఉంది. సినిమా విడుదల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో పాటు, పోలీస్‌శాఖకు కూడా మార్గనిర్దేశం చేసింది.

మరోవైపు తెలంగాణలో టికెట్ ధరలను పెంచాలని కోరుతూ నిర్మాత ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారు. దీనిపైనా త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. చారిత్రక ప్రాధాన్యం ఉన్న సినిమా కావడంతో అనుమతి లభించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. బెనిఫిట్ షోల విషయంలోనూ స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. తెల్లవారుజామున 4గంటల షోతో పాటు, విడుదలకు (%ష్టుతీఅ ష్టుతీఖ జవవతీఖ ఎఖశ్రీశ్రీబ తీవశ్రీవఖంవ ఎఫ్‌వ%) ఒకరోజు ముందు ఇక్కడ కూడా షో వేసే అవకాశం ఉంది.

# 'గుంటూరు కారం'పై ట్రోల్స్.. ఇప్పటికీ అర్థం కావట్లేదు: నిర్మాత నాగవంశీ

తన సినిమాల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటుంటారు నిర్మాత నాగవంశీ ( ఆయన నిర్మించిన 'కింగ్డమ్' జులై 31న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని ప్రమోషన్‌లో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో నాగవంశీ పాల్గొన్నారు. అందులో మహేశ్ హీరోగా వచ్చిన 'గుంటూరు కారం' గురించి ప్రస్తావించారు. ఆ సినిమాపై ట్రోల్స్ ఎందుకు వచ్చాయో ఇప్పటికీ అర్థం కావట్లేదన్నారు.



"మనకంతా తెలుసు అనుకుంటే అప్పటితో కెరీర్ ముగిసినట్లే. ఇండస్ట్రీలోని వారికి ప్రతి శుక్రవారం ఓ సర్‌ప్రైజ్ ఉ ఒటుంది. అది మన సినిమా అయినా.. వేరే వాళ్ల సినిమా అయినా ఏదో ఒకటి నేర్పుతుంది. ఈ మధ్య కాలంలో 'లక్కీ భాస్కర్' నేను అనుకున్నంత రెవెన్యూ చేయలేకపోయింది. అది నాకు ఒకరకంగా సర్‌ప్రైజే. అలాగే 'గుంటూరు కారం'ని ఫస్ట్‌డే, సెకండ్‌డే బాగా ట్రోల్ చేశారు. అంత ట్రోలింగ్ ఎందుకు చేశారో నాకు అర్థం కావట్లేదు. ఆ సినిమాను మేం ఎక్కువగా ప్రేమించామేమో తెలియదు. తర్వాత నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలయ్యాక ఎక్కడా కూడా ఆ చిత్రం బాలేదు అని టాక్ రాలేదు. అందులో ట్రోల్ చేయాల్సినంత స్టఫ్ ఏముందో నాకు అర్థం కాలేదు. గత రెండు సంవత్సరాల్లో ఈ రెండు సినిమాలే నాకు సర్‌ప్రైజ్‌లు ఇచ్చాయి" అని చెప్పారు.

# కులగణన డేటా మాత్రమే కాదు.. తెలంగాణ హెల్త్ చెకప్: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

%హైదరాబాద్: రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుందన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ ఎంసీహెచ్ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ.. కొత్త పాలసీలతో పాటు ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది.

వెనుకబాటుతనంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు, వాటికి కారణాలను కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమైందని.. దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి పొన్నం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ము-ుబారక్ చెక్కులను జాప్యం లేకుండా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. హైదరాబాద్‌లో వర్షాలపై స్వయంగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఎక్కడైనా ఇబ్బందుల ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసు క ి ంగా ఎా ల ని సూచించారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్ వర్క్, ఇతర అధికారులను అప్రమత్తం చేసినట్లు చెప్పారు.





# నకిలీ కాల్ సెంటర్ ముఠా గుట్టురట్టు.. 9 మంది అరెస్టు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: నగరంలో నకిలీ కాల్ సెంటర్ నిర్వహిస్తున్న ముఠాను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ నకిలీ కాల్ సెంటర్ ద్వారా సామన్య ప్రజలను మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన 9 మంది నిందితులను సైబర్ క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నగరంలోని బాచుపల్లిలో ఓ విల్లా అద్దెకు తీసుకొని కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వివిధ క్రెడిట్ కార్డుల కంపెనీలకు అనుబంధంగా ఉండే ప్రముఖ చెల్లింపు ప్లాట్‌ఫారమ్‌లు, ఆర్థిక సంస్థల ప్రతినిధులుగా నటిస్తూ నిందితులు మోసాలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో తేల్చారు. నిందితులు డానిష్ ఆలం, ఎండీ సాహెబ్ అలీ అలియాస్ సోను, ఎండీ ఫహాద్ పర్వేజ్, ఎండీ అమన్ ఆలం, ఎండీ ఇష్టియాక్ అహ్మద్, మహ్మద్ మొహసిన్, ఫరీద్ హుస్సేన్, ఎండీ షాదాబ్ ఆలం, ఎండీ సోనుగా పోలీసులు గుర్తించారు.

మరికొంత మంది నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. నిందితుల నుంచి 22 మొబైల్ ఫోన్లు, 10 ల్యాప్‌టాప్‌లు, హెడ్‌సెట్‌లు, కాల్ సెటప్ పరికరాలను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు వెల్లడించారు.



# కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో 2026లో ఉత్పత్తి ప్రారంభం: రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

మొదటి పేజీ తరువాయి

కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ 40 ఏళ్ల పోరాటమని చెప్పారు. "ఇక్కడ రైల్వే వ్యాగన్లు, కోచ్‌లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను ప్రధాని మోదీ మంజూరు చేశారు. రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నాం. వరంగల్‌కు ఇప్పటికే విమానాశ్రయం రావాల్సి ఉంది. ఎయిర్‌పోర్టుకు భూములు ఇవ్వాలని గతంలో కేసీఆర్‌ను ఎన్నోసార్లు అడిగాం. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నాం" అని పేర్కొన్నారు.కాచిగూడ- జోధ్‌పూర్ నూతన ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం హైదరాబాద్‌లోని కాచిగూడ నుంచి జోధ్‌పూర్‌కు నూతన ఎక్స్‌ప్రెస్‌ను రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రారంభించారు.

కేంద్ర కిషన్‌రెడ్డి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుతో కలిసి లాంఛనంగా జెండా ఊపి రైలును ప్రారంభించారు. రైళ్ల సంఖ్యతో పాటు స్టేషన్ల విస్తరణ కూడా శరవేగంగా జరుగుతోందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాచిగూడ, సికింద్రాబాద్ సహా పలు రైల్వేస్టేషన్ల పునరుద్ధరణ జరగడం శుభపరిణామమన్నారు.




## దౌత్య విభేదాల తర్వాత.. తొలిసారి మాల్దీవులకు ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ ) వచ్చే వారంలో విదేశీ పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. జులై 23 నుంచి 26 వరకు యూకే , మాల్దీవుల్లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. గతేడాది మోదీపై, లక్షద్వీప్‌పై మాల్దీవుల మంత్రులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. విభేదాల అనంతరం ప్రధాని ఆ దేశానికి వెళ్లడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. మాల్దీవులతో బలమైన దౌత్య సంబంధాలు, పరస్పర ప్రయోజనాలు పునరుద్ధరించడానికి ఈ పర్యటన సహకరిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తంచేశారు. జులై 23-24 తేదీలలో మొదట యూకేలో జరగనున్న భారత్-బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (%ఖీూా%)పై జరిగే చర్చల్లో మోదీ పాల్గొని..ఒప్పందంపై సంతకం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. యూకే ప్రభుత్వంతో దౌత్య, వాణిజ్య చర్చలు జరపనున్నారు. అనంతరం జులై 25-26 తేదీలలో ప్రధాని మాల్దీవులకు వెళ్లనున్నారు. మాల్దీవుల 60వ జాతీయ దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరవుతారు. గతేడాది జనవరిలో లక్షద్వీప్‌ను సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ.. సాహసాలు చేయాలనుకున్నవారు ఇక్కడికి రావాలని పిలుపునిచ్చారు. దీనిపై మాల్దీవుల మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఇది ఇరుదేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలను దెబ్బతీసే స్థాయికి చేరింది. అనేకమంది భారతీయులు.. ఆ దేశ టూర్ ప్లాన్‌ను విరమించుకున్నారు. సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. బాయ్‌కాట్ మాల్దీవ్స్ పేరిట హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అయింది. ఆ వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టిన మాల్దీవులు.. ఆ వ్యాఖ్యలతో తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. అనంతరం ఆ మంత్రులపైనా వేటు వేసింది. ఆ తర్వాత నుంచి అధ్యక్షుడు ముయిజ్జు తీసుకున్న భారత వ్యతిరేక నిర్ణయాలు కూడా ఇరుదేశాల మధ్య దూరాన్ని పెంచాయి.

---

మొదటి పేజీ తరువాయి

మధ్యప్రదేశ్, ఝార?ండ్, కర్ణాటక, గువాహటి, పట్నా హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులు నియమితులయ్యారు. ఏకే సింగ్ గురించి క్లుప్తంగా...

న్యాయకోవిదుల కుటుంబంలో మూడో తరానికి చెందిన జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ 1965 జూలై 7న డాక్టర్ రాంగోపాల్‌సింగ్, డాక్టర్ శ్రద్ధ సింగ్ దంపతులకు జన్మించారు. ఆయన తల్లివైపు కుటుంబానికి చెందిన తాత జస్టిస్ బీపీ సిన్హా సుప్రీంకోర్టు ఆరో ప్రధాన న్యాయమూర్తిగా, మరో తాత అయిన జస్టిస్ శంభుప్రసాద్ సింగ్ పట్నా హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. సమీప బంధువులైన జస్టిస్ బిశ్వేశ్వర్ ప్రసాద్, జస్టిస్ శివకీర్తి సింగ్ సుప్రీంకోర్టు జడ్జీలుగా పనిచేశారు.

ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ ఆనర్స్, న్యాయశాస్త్రంలో డిగ్రీ పొందిన ఏకే సింగ్ 1990లో ఉమ్మడి పట్నా హైకోర్టులో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1990 నుంచి 2000 వరకు పట్నా హైకోర్టులో, 2001 నుంచి 2012 వరకు జార?ండ్ హైకోర్టులో న్యాయవాదిగా పలు కీలక కేసులు వాదించారు.




2012లో జార?ండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2014లో శాశ్వత న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 2022లో జార?ండ్ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్‌గా సేవలు అందించి, 2023లో త్రిపుర హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా పదోన్నతి పొందారు. తాజాగా తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై రానున్నారు.




మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదన్నారు. మనకు మనం భారత రాష్ట్ర సమితి నుంచి బయటకు రాలేదని.. వెళ్లగొట్టారని వ్యాఖ్యానించారు. 2021 నుంచి ఆ పార్టీలో నరకం అనుభవించానన్నారు.

"గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవు. నేను పోరాటాలు చేస్తే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారు. హుజూరాబాద్ గడ్డలో ప్రతి గ్రామంలోని వార్డు సభ్యుడిని గెలిపిస్తాం.

అప్పుడు కేసీఆర్.. ఇప్పుడు రేవంత్ కుట్రలు

రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలు ఉంటాయని.. వాటిని తట్టుకున్నాం. నాకు స్ట్రయిట్ ఫైట్ తప్ప స్ట్రీట్ ఫైట్ రాదు. కడుపులో కత్తులు పెట్టుకుని రాజకీయం చేయడం మాకు చేతకాదు. పైకి ఒక మాట.. లోపల మరో మాట మాట్లాడటం తెలియదు. శత్రువుతో నేరుగా కొట్లాడతా. స్వరాష్ట్రం కోసం ఉద్యమం చేసిన చరిత్ర నాది. నాపై గతంలో కేసీఆర్.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారు. రాజకీయాల్లో అబద్ధాల పునాదులపై కొందరు బతుకుతున్నారు. నిజాయతీగా పార్టీ కోసం కష్టపడటం తప్ప నాకు మరొకటి తెలియదు. కాలం చాలా గొప్పది

ఎవరి దయాదాక్షిణ్యాలు అవసరం లేదు

హుజూరాబాద్ చైతన్యానికి మారుపేరు. క్యాడర్‌కు అందుబాటులో ఉంటా. ప్రజలు ఎప్పుడూ మోసం చేయరు. నా చరిత్రేంటో వారికి తెలుసు. ధీరుడు వెనుదిరగడు.. ఎంత వరకు ఓపిక పట్టాలో తెలుసు. వ్యక్తులు ఎదగకుండా పార్టీ బలపడదు. కార్యకర్తల ఆవేదన అర్థమైంది. వారి రాజకీయ అవసరాలు తీర్చలేనంత నిస్సహాయంగా లేను. నా అనుభవం వాడుకుంటే పార్టీకి ఉపయోగపడుతుంది. పదవులే పరమావధిగా భావించేవాడిని కాదు. ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీకి అంకితభావంతో పనిచేస్తా. ఎవరి దయాదాక్షిణ్యాలు అవసరం లేదు. రాజకీయాల్లోనే కాదు.. అన్నింట్లోనో కోవర్టులు ఉంటారు. వారి గురించి ఆలోచించొద్దు. హుజూరాబాద్ వస్తా.. మీ వెంటే ఉంటా.. స్థానిక ఎన్నికల్లో మిమ్మల్ని గెలిపించుకుంటా. కార్యకర్తలు కుంగిపోవద్దు"అని ఈటల అన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana .Published at Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy